# విలేఖరులు కావలెను



తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా టుడే తెలంగాణ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లు కావలెను. అనుభవం ఆసక్తి గలవారు సంప్రదించండి

98665 32777

todaytelangananews6@gmail.com
www.todaytelangananews.com



TO-DAY TELANGANA
Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం


పంచాంగం - 04 ఫిబ్రవరి 2026 - బుధవారం


శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
ఉత్తరాయణం - శిశిర ఋతువు
మాఘ మాసం - కృష్ణపక్షం
సూర్యోదయం - ఉ. 6:50
సూర్యాస్తమయం - సా. 6:09
తిథి - తదియ రా. 12:14౦ వరకు
తరువాత చవితి
సంస్కృత వారం - సౌమ్య వాసరః
నక్షత్రం - పూర్వ ఫల్గుని(పుబ్బ) రా. 10:13 వరకు
తరువాత ఉత్తర ఫల్గుని(ఉత్తర)
యోగం - అతిగండ రా. 1:06౦ వరకు
కరణం - వనిజ మ. 12:24 వరకు, వనిజ మ. 12:24 వరకు
వర్జ్యం - ఉ. 6:11 నుండి ఉ. 7:47 వరకు
దుర్ముహూర్తం - మ. 12:07 నుండి మ. 12:52 వరకు
రాహుకాలం - మ. 12:30 నుండి మ. 1:54 వరకు
యమగండం - ఉ. 8:15 నుండి ఉ. 9:40 వరకు
గుళికాకాలం - ఉ. 11:05 నుండి మ. 12:30 వరకు
బ్రహ్మ ముహూర్తం - తె. 5:14 నుండి ఉ. 6:02 వరకు
అమృత ఘడియలు - మ. 3:59 నుండి సా. 5:35 వరకు
అభిజిత్ ముహూర్తం - లేదు


సంపుటి: 3 సంచిక: 126 www.todaytelangananews.com తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ బుధవారం, ఫిబ్రవరి 04 2026 పేజీలు: 8 వెల: రూ. 5/-

Published from , Suryapet, Nalgonda, Khammam, Bhadradri Kothagudem, Hyderabad, Ranga reddy, Nizamabad, Adilabad ,


## మన సహనమే విజయానికి బాట

- విమర్శలు వచ్చినా ఓర్పుతో సహించాం
- అదే ఇప్పుడు మనలను ముందుకు తీసుకెళ్లింది
- అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై ప్రధాని మోదీ
- ఎన్‌డిఎ సమావేశంలో మోడీని సన్మానించిన ఎంపిలు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3 :** ఇంతకాలం సహనంగా ఉన్నందువల్లనే అమెరికాతో వాణిజ్య ఒప్పందం అమనకు అనుకూలంగా మారిందని ప్రధాని మోడీ అన్నారు. ఇది ఓ చారిత్రాత్మక ముందడుగగా ఆయన అభివర్ణించారు. ఎన్ని విమర్శలు వచ్చినా తట్టుకుని ఓర్పుతో ఓపిక పట్టామని అన్నారు. అమెరికాతో భారత్ కుదుర్చుకున్న చారిత్రక వాణిజ్య ఒప్పందంపై ఎన్డీఏ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. భారత్, అమెరికా మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందాన్ని(ట్రేడ్ డీల్) 'ఈ శతాబ్దపు అతిపెద్ద ఒప్పందం'గా ప్రధాని మోదీ అభివర్ణించారు. ఇది అంతర్జాతీయంగా పెరుగుతున్న

మిగతా2లో...

## తెలంగాణలో దడ పుట్టిస్తున్న టైఫాయిడ్



- 202 మరణాలతో తెలంగాణ రెండో స్థానం
- దేశ వ్యాప్తంగా మొత్తం 1,075 మంది మృతి



**హైదరాబాద్,ఫిబ్రవరి 3:** టైఫాయిడ్ మరణాల్లో దేశంలోనే తెలంగాణ రెండో స్థానంలో ఉండటం ఇప్పుడు పెను సంచలనంగా మారింది. దేశంలో టైఫాయిడ్‌తో ప్రాణాలు విడిచే ప్రతీ ఐదుగురిలో ఒకరు తెలంగాణకు చెందిన వారు అని ఆ నివేదిక వెల్లడించింది. 2023లో దేశంలో మొత్తం 1,075 మంది టైఫాయిడ్ కారణంగా చనిపోగా.. అందులో 202 మరణాలు ఒక్క తెలంగాణలోనే నమోదయ్యాయని పేర్కొంది. దేశవ్యాప్తంగా టైఫాయిడ్‌కు సంబంధించిన గణాంకాలు.. తెలంగాణను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. దేశంలో నమోదు అవుతున్న ప్రతీ 5 మరణాల్లో ఒకటి తెలంగాణ నుంచే ఉందని తాజాగా రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన రిపోర్ట్ వెల్లడించడం తీవ్ర కలకలం రేపుతోంది. 2023లో టైఫాయిడ్ బారినపడి 202 మంది చనిపోయినట్లు

మిగతా2లో...

## ట్రంప్ ఒత్తడికి ప్రధాని తలొగ్గారు

- మోడీ అమెరికాకు అమ్ముడు పోయారు
- ఆదానీ కేసులో మోడీకి భయం పట్టుకుంది
- అమెరికా ట్రేడ్ డీల్‌పై రాహుల్ విమర్శలు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3 :** అమెరికా, భారత్ మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ప్రధాని మోదీ అమ్ముడుపోయి నట్లు పేర్కొన్నారు. ట్రంప్ వత్తిడికి మోదీ తలొగ్గి నట్లు ఆరోపించారు. పార్లమెంట్ ఆవరణలో మీడియాతో రాహుల్ మాట్లాడారు. ఎప్‌స్టీన్ ఫైల్స్ కేసు వల్ల ప్రధాని మోదీ తీవ్ర వత్తిడిలో ఉన్నట్లు ఆరోపించారు. అదానీపై అమెరికాలో కేసు కొనసాగుతున్న నేపథ్యంలో

మిగతా2లో...



## సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్

- ఉచితాలను ప్రకటించడానికి కాదు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,ఫిబ్రవరి 3:** ప్రజలు ఆశిస్తున్న సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్ ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల కోసం కాకుండా వికసిత్ భారత్-2047 కోసం పెట్టిన బడ్జెట్ ఇది అని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉచితాలు ప్రవేశ పెట్టడం కోసమే బడ్జెట్ అన్న ట్లుగా రాజకీయ పార్టీలు ప్రజల్లో

మిగతా2లో...

## రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల

- రైతులతో ముఖాముఖి ముచ్చటించిన మంత్రి
- యూరియా యాప్ పై సంతృప్తి వ్యక్తం చేసిన రైతులు
- తేనెటీగల పెంపకంతో అధికాదాయము పొందుతున్న రైతులు
- ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను అభినందించిన మంత్రి



2లో

## దేశ గోప్యతను అడ్డుకోలేరు

- వాట్సాప్ ప్రైవసీ పాలసీపై విచారణ
- ఇక్కడి చట్టాలను గౌరవించకుంటే వెళ్లిపోండి
- మెటా సంస్థ తీరుపై సుప్రీం ఆగ్రహం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3 :** ప్రైవసీ పాలసీ విషయంలో వాట్సప్ మాతృ సంస్థ మెటాపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మీరు మా దేశ గోప్యతతో ఆడుకోలేరు. మా డేటాలోని ఒక్క అంకెను కూడా పంచుకోవడానికి మేం అనుమతించం. ఒకవేళ దేశ చట్టాలను పాటించకపోతే భారత్‌ను వీడి వెళ్లొచ్చని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ హెచ్చరించారు. 2021లో వాట్సప్‌లో గోప్యతా విధానానికి సంబంధించిన ఓ పిటిషన్‌పై

మిగతా2లో...

## రేవంత్‌ను చూసి యువత ఛీ కొడుతోంది

- నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది
- తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలని హామీకి చెల్లుచీటీ
- ఎక్స్ వేదిగా కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్,ఫిబ్రవరి 3 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోందని అన్నారు. మరో గ్యారెంటీ నుంచి నిస్సిగ్గుగా ముఖం చాటేసిన ముఖ్యమంత్రిని చూసి యువత ఛీకొడుతోందని ఆయన పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలని హామీ అని చెప్పి... ఇప్పుడు ఐదేళ్ల హామీ అంటూ మాటమార్చా రం టూ సోషల్ మీడియా ఎక్స్‌లో

మిగతా2లో...

## అభ్యర్థుల గెలుపుకోసం పనిచేయండి: బండి





2లో

## బడ్జెట్‌లో దక్కాల్సిన నిధులపై కార్యాచరణ

- వివిధ రంగాలకు కేటాయింపులపై ప్రణాళికలు
- అధికారులతో సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు



**హైదరాబాద్,ఫిబ్రవరి 3 :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 2026 -27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ లో రాష్ట్రానికి దక్కాల్సిన నిధులకు సంబంధించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు పేర్కొన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సి.ఎస్

మిగతా2లో...

## మేడారం జాతర విజయవంతం

- ఇదే స్ఫూర్తితో గోదావరి పుష్కరాల్లో పనిచేస్తాం
- ఎక్కడా అవాంఛనీయ ఘటనలు లేకుండా
- జాతర పూర్తి మీడియాతో ఇష్టాగోష్టిలో మంత్రి సీతక్క



2లో

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# మన సహనమే విజయానికి బాట

(మొదటి పేజీ తరువాయి)

భారత దేశ ప్రాముఖ్యతను మరింత పెంచుతుందని తెలిపారు. మంగళవారం ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశానికి ప్రధాని మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత్, అమెరికా మధ్య కుదిరిన ట్రేడ్ డీల్ కారణంగా ఇరు దేశాల పరస్పర సుంకాలు ప్రస్తుతం ఉన్న 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గాయని వెల్లడించారు. ప్రపంచ వ్యవహారాల్లో, సమతుల్యతను కాపాడుకోవడంలో భారత దేశ పాత్ర మరింత పెరుగుతుందని ఎన్డీఏ ఎంపీలతో ఆయన అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయంతో కొంతమంది తీవ్ర నిరాశకు గురయ్యారని ప్రతిపక్ష పార్టీలను ఉద్దేశిస్తూ ప్రధాని మోదీ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధికి, ఎగుమతులు పెరిగేందుకు ఈ ఒప్పందం ఎంతో ఉపకరిస్తుందని ప్రధాని మోదీ వెల్లడించారు. మరోవైపు ఈ సమావేశంలో ఎన్డీఏ ఎంపీలు ప్రధాని నరేంద్ర మోదీని సత్కరించారు. భారత్‌పై అమెరికా విధించిన సుంకాలపై ఎన్ని విమర్శలు వచ్చినా.. సహనంతో ఉన్నానని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దేశంలో పారిశ్రామిక వృద్ధిని బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని మోదీ పేర్కొన్నారు. కొంతకాలంగా అమెరికాతో జరుగుతున్న వాణిజ్య చర్చల్లో అనేక సమస్యలు, ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. అయినప్పటికీ తమ ప్రభుత్వం వెనకడుగు వేయలేదన్నారు. గత దశాబ్దకాలంలో దేశంలో చాలా మార్పులు వచ్చాయని, పలు సంస్కరణలు మంచి ఫలితాలను ఇచ్చాయని తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటిగా నిలిచిందని.. ప్రపంచ వేదికలపై మన ప్రాబల్యం పెరిగిందని వెల్లడించారు. మరికొన్నేళ్లలో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ తప్పకుండా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల పార్లమెంటరీ పార్టీ భేటీ జరిగింది. పార్లమెంట్ కార్యకలాపాలకు ముందు ఎన్డీఏ ఎంపీలు ప్రధాని నరేంద్ర మోదీని సన్మానించారు. భారత్‌తో ట్రేడ్ డీల్ కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఓకే చెప్పిన నేపథ్యం లో.. ఒప్పందం కోసం ప్రధాని చేసిన కృషికి గాను ఈ సన్మానం చేశారు. పార్లమెంట్‌లో ప్రతిపక్ష, అధికారపక్ష సభ్యుల మధ్య ప్రతిష్టంభన కొనసాగుతోన్న నేపథ్యంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కీలక భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఇందులోభాగంగా ప్రతిపక్షాల విమర్శలపై స్పందనలు, పార్లమెంట్‌లో అనుసరించా ల్సిన వ్యూహాలపై ప్రధాని మోదీ ఎంపీలకు దిశానిర్దేశం చేసారు.

# తెలంగాణలో దడ పుట్టిస్తున్న టైఫాయిడ్

(మొదటి పేజీ తరువాయి)

తెలుస్తోంది. అంతేకాకుండా దేశంలోని అన్ని టైఫాయిడ్ మరణాల్లో 19 శాతం తెలంగాణ నుంచి ఉన్నట్లు ఆ రిపోర్ట్ చెబుతోంది. టైఫాయిడ్ వ్యాప్తికి ప్రధాన కారణాలు.. కలుషితమైన ఆహారం, నీరు, పారిశుద్ధ్య సమస్యలు అని నిపుణులు చెబుతున్నారు. అయితే టైఫాయిడ్ బారిన పడ్డ వారికి.. చికిత్సలో ఆలస్యం చేయడం వల్ల పేగులు దెబ్బతినడం వంటి ప్రాణాంతక సమస్యలు తలెత్తుతున్నాయని ఆ నివేదిక హెచ్చరించింది. 2023కు సంబంధించి రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన మెడికల్ సర్టిఫికేషన్ ఆఫ్ కాజ్ ఆఫ్ డెత్ రిపోర్ట్ ప్రకారం.. మన దేశంలో టైఫాయిడ్, పారాటైఫాయిడ్ కారణంగా మొత్తం 1,075 మరణాలు నమోదైనట్లు తెలుస్తోంది. ఇక భారతదేశంలోనే రెండో అత్యధికంగా 202 మరణాలతో తెలంగాణ రెండో స్థానంలో నిలిచింది. ఇక 377 మరణాలతో మొదటి స్థానంలో ఉత్తర్‌ప్రదేశ్ ఉంది. అయితే దేశంలోని జనాభాలో తెలంగాణ జనాభా కేవలం 2.5 శాతం మాత్రమే కాగా.. టైఫాయిడ్ సంబంధిత మరణాల్లో మాత్రం 19 శాతం వాటాను కలిగి ఉండటం.. రాష్ట్రంలో పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో తెలుపుతోంది. మూడో స్థానంలో 118 మరణాలతో పంజాబ్.. 36 మరణాలతో ఢిల్లీ నాలుగో స్థానాల్లో నిలిచాయి. సాల్మొనెల్లా టైఫీ అనే బ్యాక్టీరియా కారణంగా టైఫాయిడ్ సోకుతుంది. కలుషిత ఆహారం, నీటి ద్వారా ఈ సాల్మొనెల్లా టైఫీ బ్యాక్టీరియా వ్యాప్తి చెందుతుంది. అపరిశుభ్రమైన నీరు.. పైపులైన్లు వేసేటపుడు, మరమ్మతుల సమయంలో అందులో మురుగునీరు కలిస్తే.. వాటిని తాగడం వల్ల ఈ టైఫాయిడ్ విస్తృతంగా వ్యాప్తి చెందుతోంది. పరిశుభ్రత లేకుండా తయారు చేసే స్ట్రీట్ ఫుడ్, దాని తయారీలో ఉపయోగించే కలుషితమైన నీటిని వాడటం వల్ల.. ఎక్కువగా ఈ టైఫాయిడ్ బారిన పడుతున్నారు. నగరాల్లో నాలాలు, రోడ్లపై మురుగునీరు పొర్లడం, మురికివాడల్లో వ్యర్థాల నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల ఈ సాల్మొనెల్లా టైఫీ బ్యాక్టీరియా అతి వేగంగా వ్యాప్తి చెందుతుంది.అయితే టైఫాయిడ్ సోకిన చాలామంది.. దాన్ని ఒక సాధారణ జ్వరం అని భావించి నిర్లక్ష్యం చేస్తారు. మరికొందరు సొంతంగా మెడిసిన్ వేసుకుని తగ్గించుకుందామనే ప్రయత్నం చేస్తారు. కానీ ఇలాంటి నిర్ణయాల వల్లే వారి పరిస్థితి విషమించి ప్రాణాల మీదికి తెస్తోందని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. సరైన సమయంలో ట్రీట్‌మెంట్ తీసుకోకపోతే.. ఈ టైఫాయిడ్ వల్ల పేగులకు రంధ్రాలు పడటం, రక్తంలో ఇన్ఫెక్షన్ రావడం, అవయవాలు చెడిపోయే ప్రమాదం ఉందని చెబుతున్నారు. సరైన సమయంలో సరైన మెడిసిన్ వాడకపోవడం, సాధారణ యాంటీబయాటిక్స్ పని చేయకపోవడం టైఫాయిడ్ రోగులకు మరో పెద్ద సవాలుగా మారిందని డాక్టర్లు తెలిపారు. నిపుణుల సూచించిన వివరాల ప్రకారం.. నీటిని కాచి చల్లార్చి తాగడం.. వేడి వేడి ఆహారాన్ని తినడం, జ్వరం వచ్చిన తర్వాత డాక్టర్‌ను సంప్రదించి సరైన సమయంలో ట్రీట్‌మెంట్ తీసుకోవడం వల్ల మరణాలను అరికట్టవచ్చని చెబుతున్నారు. టైఫాయిడ్ కేసులు ఎక్కువగా నమోదయ్యే ప్రాంతాలను హాట్‌స్పాట్‌లుగా గుర్తించి అక్కడ పారిశుద్ధ్య చర్యలను పూర్తిగా చేపట్టాలని సూచిస్తున్నారు.

# రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల

**హైదరాబాద్,ఫిబ్రవరి 3:** రైతుల అవసరాల మేరకు ప్రతి మంగళవారం నిర్వహించే రైతునేస్తంలో అంశం నిర్ణయించి, , దానికి తగ్గ రైతు అనుభవాలు, పొలాల నుండి ప్రత్యక్షంగా రైతులు వాటిని చూసేటట్లు ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. మంగళవారం జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని రైతులతో ముఖాముఖి ముచ్చటించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన రైతులు తమ వ్యవసాయ అనుభవాలు, ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ పథకాల వల్ల పొందుతున్న ప్రయోజనాలను మంత్రితో పంచుకున్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా రైతు శివ సమగ్ర వ్యవసాయం మరియు ప్రకృతి వ్యవసాయం అంశాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించారు. అలాగే ఇఫ్కో కంపెనీ స్టేట్ మార్కెటింగ్ మేనేజర్ కృపా శంకర్ నానో యూరియా వినియోగం, దాని ప్రయోజనాలు, సరైన వాడక విధానంపై రైతులకు సమగ్రంగా వివరించారు. పీజేటీఎస్ఏయూ నుంచి వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ కిరణ్ బాబు , డాక్టర్ అరుణశ్రీ యాసంగి వరిలో వచ్చే పురుగులు, తెగుళ్లు,వాటి సమర్థవంతమైన యాజమాన్యంపై రైతులకు శాస్త్రీయంగా వివరించారు. కార్యక్రమంలో భాగంగా యూరియా యాప్ అమలుపై మంత్రి స్వయంగా రైతులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. యాప్ ద్వారా ఎరువుల సరఫరా పారదర్శకంగా, సులభంగా జరుగుతుండటంపై రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా యూరియా లభ్యత, సమయానికి సరఫరా వంటి అంశాలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని వారు తెలిపారు. తేనెటీగల పెంపకం చేస్తూ అధిక ఆదాయం సాధిస్తున్న జగిత్యాల జిల్లా పూడూరు గ్రామానికి చెందిన రైతు రామక్రిష్ణని, అలాగే ప్రకృతి వ్యవసాయం ద్వారా లాభాలు పొందుతున్న రంగారెడ్డి జిల్లాకు చెందిన రైతు శివని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి వినూత్న వ్యవసాయ విధానాలను మరింత మంది రైతులు అనుసరించేలా అధికారులు ప్రోత్సహించాలని సూచించారు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన కంది కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి రైతులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# దేశ గోప్యతను అడ్డుకోలేరు

(మొదటి పేజీ తరువాయి)

విచారణ జరిపిన న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. తమ వాణిజ్య ప్రయోజనాల కోసం వాట్సప్ వినియోగదారుల డేటాను మెటాతో పంచుకుంటోందని.. ఇది దోపిడీ కిందకే వస్తుందని ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి స్పందిస్తూ.. మెటాను హెచ్చరించారు. వాట్సాప్ ప్రైవసీ పాలసీపై అసహనం వ్యక్తం చేసారు. భారత్‌లో కార్యకలాపాలు సాగించాలంటే ఇక్కడి చట్టాలను పాటించి తీరాల్సిందేనని స్పష్టం చేసారు. మా దేశ గోప్యతతో మీరు ఆడుకోలేరు. మా డేటాకు సంబంధించి ఒక్క అంకెను పంచుకోవడానికి కూడా మిమ్మల్ని అనుమతించము' అని అమెరికాకు చెందిన మెటాను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ మందలించారు. దేశ చట్టాలను పాటించకపోతే భారతదేశం విడిచి వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. వాట్సాప్ 2021 ప్రైవసీ పాలసీకి సంబంధించిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు తాజాగా విచారించింది. వాణిజ్య ప్రయోజనాల కోసం వినియోగదారుల డేటాను పంచుకోవడం దోపిడీ అని ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. దేశంలోని లక్షలాది మంది పేదలు, చదువురాని ప్రజలు ప్రైవసీ పాలసీని అర్థం చేసుకోగలరా అని మెటా ప్రతినిధులను చీఫ్ జస్టిస్ సూటిగా ప్రశ్నించారు .కొన్ని సందర్భాల్లో మెటా పాలసీలు అర్థం చేసుకోవడం తమకే ఇబ్బందిగా మారుతోందని, అలాంటప్పుడు గ్రామీణ భారత దేశ ప్రజలకు ఎలా అర్థం అవుతుందని ప్రశ్నించారు. కాగా, మెటా ఇంజినీరింగ్ బృందం ఇతరుల వాట్సాప్ మెసేజ్‌లను చదవగలదని వాట్సాప్ అంతర్జాతీయ వినియోగదారుల బృందం ఇటీవల అమెరికా కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా సుప్రీంకోర్టు హెచ్చరికలు మెటాను మరింత ఇబ్బందుల్లోకి నెట్టేస్తున్నాయి. కొన్నిసార్లు మెటా విధానాలను అర్థం చేసుకోవడానికి తాము కూడా ఇబ్బందిపడతామన్నారు. ఒకసారి తనకు ఓ వైద్యుడు వాట్సప్‌లో మందుల ప్రిస్క్రిప్షన్ పంపితే..2021 జనవరిలో వాట్సప్ కొత్త ప్రైవసీ పాలసీని తీసుకొచ్చింది. దీని ప్రకారం.. యూజర్లు వాట్సప్ బిజినెస్ అకౌంట్లతో జరిపే సంభాషణకు సంబంధించిన సమాచారాన్ని ఫేస్‌బుక్‌తో పంచుకొనేందుకు అనుమతి లభిస్తుంది. కొత్త పాలసీకి అంగీకరించని వారి ఖాతాలను రద్దు చేస్తామని తొలుత హెచ్చరించింది. కానీ, దీనిపై తీవ్రస్థాయిలో ఆందోళన వ్యక్తమైంది. ఇది వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించడమేనని అభ్యంతరాలు వచ్చాయి. దీనిపై జోక్యం చేసుకొన్న కేంద్ర ప్రభుత్వం వెంటనే పాలసీ అమలును నిలిపివేయాలని ఆదేశించింది. ఐటీ చట్టంలోని నిబంధనలకు ఈ కొత్త పాలసీ పూర్తి విరుద్ధంగా ఉందని తేల్చి చెప్పింది.

# మేడారం జాతర విజయవంతం

**హైదరాబాద్,ఫిబ్రవరి 3 :** ములుగు జిల్లాలో ఇటీవల నిర్వహించిన మేడారం జాతర విజయవంత మైందని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ఇదే స్ఫూర్తితో గోదావరి పుష్కరాలను కూడా రేవంత్ ప్రభుత్వం విజయవంతం చేస్తుందని అన్నారు. మంగళవారం సెక్రటేరియట్‌లో విలేకర్లతో మంత్రి సీతక్క ఇష్టాగోష్టిగా మాట్లాడారు. జాతర పనులు, గుడి పనులు సజావుగా జరిగాయని సంతోషం వ్యక్తం చేశారు. కొంత మంది జాతరతోపాటు ఏర్పాట్లపై విష ప్రచారం చేశారంటూ మండిపడ్డారు. ఎక్కడా.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాతర ముగిసిందని పేర్కొన్నారు. ఒక దొంగతనం ఘటనపై కొందరు తప్పుడు ప్రచారం చేశారని వివరించారు. ఒకట్రెండు రోజుల్లో 'తిరుగు జాతర' జరుగుతుందని తెలిపారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు సైతం ఈ జాతర ఏర్పాట్లు బాగున్నాయని ప్రశంసించారని మంత్రి సీతక్క వివరించారు. క్లాస్, మాస్‌తోపాటు ఉన్నత స్థాయి వర్గాల వారు సైతం ఈ జాతరకు భారీగా తరలివచ్చారని చెప్పారు. సుమారు రెండున్నర కోట్ల మంది భక్తులు ఈ మేడారం జాతరకు వచ్చినట్లు భావిస్తున్నామన్నారు. వచ్చే జాతర సమయానికి మేడారం పరిసర ప్రాంతాల్లోని రహదారులను వెడల్పు చేసి.. ట్రాఫిక్ జామ్‌లను నివారిస్తామని పేర్కొన్నారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల కోసం ములుగు జిల్లా పరిధిలో పనులపై అధికారులతో సమీక్షిస్తామని ఈ సందర్భంగా మంత్రి సీతక్క స్పష్టం చేశారు. మేడారం మహాజాతర అత్యంత వైభవంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముగియడంపై మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. గత జాతరల కంటే మెరుగైన ఏర్పాట్లు చేశామని, అమ్మవార్ల ఆశీస్సులతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేశారని ఆమె కొనియాడారు. ఈ ఏడాది జాతర అంచనాలకు మించి జరిగిందని మంత్రి తెలిపారు. క్లాస్, మాస్ అనే తేడా లేకుండా హైక్లాస్ పీపుల్ కూడా భారీ సంఖ్యలో తరలివచ్చారు. సుమారు రెండున్నర కోట్ల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నాం' అని ఆమె పేర్కొన్నారు. మరో ఒకటి రెండు రోజుల్లో 'తిరుగు జాతర' నిర్వహణతో ఈ వేడుకలు పూర్తిస్థాయిలో ముగుస్తాయని వెల్లడించారు. జాతర ఏర్పాట్లపై కొంతమంది కావాలనే విష ప్రచారం చేశారని సీతక్క మండిపడ్డారు. ముఖ్యంగా ఒక చిన్న దొంగతనం ఘటనను భూతద్దంలో చూపిస్తూ, జాతర ఏర్పాట్లు విఫలమయ్యాయనే రీతిలో సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు వ్యాప్తి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, వాస్తవ పరిస్థితులను గమనించిన ప్రతిపక్ష నాయకులు సైతం ఏర్పాట్లు బాగున్నాయని ప్రశంసించడం సంతోషకరమని ఆమె అన్నారు. జాతరలో మంత్రి సీతక్క చేసిన నృత్యంపై వచ్చిన వ్యాఖ్యలకు ఆమె దీటుగా సమాధానమిచ్చారు.

# ట్రంప్ ఒత్తడికి ప్రధాని తలొగ్గారు

(మొదటి పేజీ తరువాయి)

కూడా మోదీ ఆందోళనలో ఉన్నట్లు రాహుల్ పేర్కొన్నారు. మోదీజీ భయపడుతున్నారని, నాలుగు నెలలుగా వాణిజ్య ఒప్పందం స్తంభించిందని, కొన్ని కారణాల తప్ప ఏమీ మారలేదని, నిన్న సాయంత్రం ఒప్పందం కుదుర్చుకున్నారని గాంధీ అన్నారు. నరేంద్ర మోదీపై తీవ్రమైన వత్తిడి ఉన్నట్లు రాహుల్ తెలిపారు. మోదీ ఇమేజ్‌కు చెందిన బెలూన్ వేల కోట్లతో తయారైందని, అది ఏ క్షణమైనా పేలుతుందని ప్రతిపక్ష నేత అన్నారు. మన ప్రధాని అమెరికా వత్తిడికి తలొగ్గారని, భారత దేశ ప్రజలు దీని గురించి ఆలోచించాలని, భారతీయ రైతులు ఆ డీల్ గురించి ఆలోచించాలని, మీ శ్రమ, రక్తం, చమటను మోదీ అమ్మేస్తున్నారని ఆరోపించారు. కేవలం రైతులే కాదు. యావత్ దేశాన్ని అమ్మేశారని, అందుకే తనను సభలో మాట్లాడనివ్వడం లేదని రాహుల్ అన్నారునాలుగు నెలలుగా నిలిచిపోయిన భారత్-అమెరికా ట్రేడ్ డీల్‌పై ఇంత అకస్మాత్తుగా సంతకాలు జరగడంపై రాహుల్ గాంధీ పలు ప్రశ్నలు గుప్పించారు. ఈ డీల్ వివరాలు కేంద్రం వెల్లడించాలని డిమాండ్ చేశారు. ట్రంప్ ఒత్తిడితోనే మోదీ ట్రేడ్ డీల్ కుదుర్చుకున్నారని, దేశాన్ని అమ్మకానికి పెట్టారని, తమ ఇమేజ్ ఎక్కడ దెబ్బతింటుందోనని మోదీ భయపడుతున్నారని విమర్శించారు. ప్రధాని మోదీ వణుకుతున్నారు. భారత్-అమెరికా ట్రేడ్ డీల్ నాలుగు నెలలుగా నిలిచిపోయింది. దానిపై సోమవారం రాత్రి నరేంద్ర మోదీ సంతకం చేశారు. ఆయనపై తీవ్రమైన ఒత్తిడి ఉంది. నరేంద్ర మోదీ ఇమేజ్ దెబ్బతినవచ్చు. రాష్ట్రపతి ప్రసంగంపై ప్రతిపక్ష నేతను మాట్లాడనీయక పోవడం ఇదే మొదటిసారి. ట్రేడ్ డీల్ విషయంలో రాజీపడ్డారు. దేశాన్ని అమ్మేశారు. ఇంతవరకూ మలచుకుంటూ వస్తున్న తన ఇమేజ్ ఇప్పుడు దెబ్బతింటుందోనని మోదీ భయపడుతున్నారు' అని రాహుల్ విమర్శించారు. మోదీ భయపడడానికి కారణాలను రాహుల్ వివరిస్తూ.. 'అదానీపై అమెరికాలో కేసు ఉంది. నిజానికి ఇది మోదీపై కేసు. ఎప్‌స్టీన్ ్ర ÷ల్స్‌లో చాలా విషయాలున్నాయి. దానిని అమెరికా ఇప్పటికీ విడుదల చేయలేదు. ఆ ఒత్తిడి కూడా ఉంది. ఒత్తిడికి కారణమవుతున్న రెండు పాయింట్లు ఇవే. దేశం దీనిని అర్థం చేసుకోవాలి' అని అన్నారు.

# సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి)

తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీబీ జీ రామ్ జీ పథకాన్ని నిర్వీర్యం చేశారంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసిందని మండిపడ్డారు. ఆ పథకానికి బడ్జెట్ లో 9శాతం అధిక నిధులు కేటాయించారని చెప్పారు. వస్త్ర ఉత్పత్తి పరిశ్రమలకు ఈ బడ్జెట్ ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రతి జిల్లాకూ బాలికల వసతి గృహం రాబోతున్నట్లు కిషన్‌రెడ్డి చెప్పారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద తెలంగాణకు 4.30లక్షల ఇళ్లు కేటాయించామన్నారు. హైదరాబాద్ రైల్వే హబ్ కాబోతుందన్నారు. మేడారం జాతరకు కేంద్రం 3.70 కోట్లు కేటాయించిందన్నారు. నైనీ బొగ్గు గనుల వ్యవహారంలో మంత్రులు రెండు వర్గాలుగా విడిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ దగా వల్లే సింగరేణి భ్రష్టు పట్టిందని ఆరోపించారు. సింగరేణిని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా కేసీఆర్ మార్చుకున్నారని.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రైవేట్ లిమిటెడ్‌గా మార్చుకుందని కిషన్‌రెడ్డి విమర్శించారు.

# రేవంత్‌ను చూసి యువత ఛీ కొడుతోంది

(మొదటి పేజీ తరువాయి)

మాజీ మంత్రి కేటీఆర్ పోస్టు చేశారు.మరో గ్యారెంటీ నుంచి నిస్సిగ్గుగా ముఖం చాటేసిన ముఖ్యమంత్రిని చూసి తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోందన్నారు. 420 హామీలన్నీ నయవంచన మాత్రమేనని తన నిజస్వరూపాన్ని బయటపెట్టిన రేవంత్ సర్కారుకు నిరుద్యోగుల ఉసురు తగలడం ఖాయమని హెచ్చరించారు. చైతన్యానికి ప్రతీకైన తెలంగాణ యువత సంఘటిత శక్తిలో ఉన్న బలం ఏంటో, వారు బిగించే పిడికిళ్లు కాంగ్రెస్ పునాదులను ఎలా పెకిలిస్తాయో త్వరలోనే చూస్తామని మాజీ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు.అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చి అడ్డదారిలో రేవంత్ గద్దె ఎక్కారన్నారు. ఇప్పుడు అది ఐదేళ్ల హామీ అని, పీసీసీ చీఫ్‌తో సీఎం పలికిస్తున్న చిలుక పలుకులు చూసి యువతరం ఛీకొడుతోందని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ హయాంలో చివరి దశలో ఉన్న 65 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలిచ్చి సీఎం ఫోటోలకు ఫోజు కొట్టారన్నారు. ఆ తర్వాత మొత్తానికే చేతులెత్తేయడంతో తెలంగాణలో 'రిక్రూట్‌మెంట్ జీరో'గా మారిపోయిందని మాజీ మంత్రి విమర్శించారు. జాబ్ క్యాలెండర్‌కు పాతరేసి, వరుస కుంభకోణాలతో రేవంత్ సర్కారు జేబులు నింపుకుంటున్న తీరును తెలంగాణ సమాజం నిత్యం గమనిస్తోందని మాజీ మంత్రి చెప్పారు. తెలంగాణ నిరుద్యోగులను నమ్మించి నయవంచన చేసినందుకు సీఎం ముక్కునేలకు రాసి క్షమాపణలు చెప్పినా క్షమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఇప్పటికే మూడు దఫాలుగా రైతుబంధు ఎగ్గొట్టి 70 లక్షల మంది అన్నదాతల పొట్టకొట్టారని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో ఆత్మగౌరవంతో బతికిన రైతన్నను మళ్లీ అప్పులపాలు చేసి తీరని ద్రోహం చేశారని విమర్శించారు. సీఎం సీటుపై కూర్చున్న మరుక్షణంలోనే ప్రతి మహిళకు రూ.2500 ఇస్తానని చెప్పిన మాటకు రెండేళ్లయినా ఒక్కరికీ ఇవ్వలేదన్నారు. ఆరు గ్యారెంటీలన్నీ అక్షరాలా గారడీలేనని వ్యాఖ్యలు చేశారు.

# బడ్జెట్‌లో దక్కాల్సిన నిధులపై కార్యాచరణ

(మొదటి పేజీ తరువాయి)

రామకృష్ణా రావు మాట్లాడుతూ, కేంద్ర ప్రాయోజిత పథకాల నుండి అత్యధిక నిధులు పొందేలా ప్రణాళిక బద్దంగా పనిచేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సి.ఎస్.ఎస్ క్రింద ఐదు లక్షల కోట్ల రూపాయలు బడ్జెట్ లో ప్రతి పాదించిందని, దీనిలో భాగంగా 15 శాతం జనాభా ఉన్న తెలంగాణాకు కనీసం రూ. 25 వేలకోట్లు రావాల్సి ఉందని స్పష్టం చేసారు. ఈ కేంద్ర బడ్జెట్ లో ఫార్మా, రంగ అభివృద్ధి, సెమి కండక్టర్ తయారీ, వ్యవసాయ రంగంలో పలు అంశాల అభివృద్ధికి ప్రాధాన్యత నిచ్చారని, ఈదిశగా తగు చర్యలు తీసుకోవాలని సి.ఎస్ సూచించారు. ఖమ్మం, వరంగల్ కరీంనగర్ జిల్లాను కలుపుతూ టెంపుల్ కారిడార్ అభివృద్ధికి అవకాశం అందని, దీనిలో భాగంగా వరంగల్ లో మామునూరు ఎయిర్ పోర్ట్ కూడా వస్తున్నందున ఈ జిల్లాల్లో టూరిజం, పారిశ్రామిక, వాణిజ్య రంగాల అభివృద్ధి కి గణనీయమైన అవకాశం ఉందని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ రాష్ట్రానికి మరో పది వేల కోట్ల రూపాయలు రావాల్సి ఉందని ఈ విషయంలో సంబంధిత శాఖల కార్యదర్శులు ప్రత్యేక కృషి చేయాలన్నారు. 16 ఆర్థిక కమిషన్ లోభాగంగా 2011 జనాభా ప్రాతిపదికపై నిధుల మంజూరు ఉంటుందని, దీనితో పాటు డెమోగ్రాఫిక్ ఏరియా, పథకాల అమలు సామర్థ్యం, నిధుల వినియోగం లాంటి ప్రాతిపదికలపై కూడా నిధుల కేటాయింపు ఉంటుందని వివరించారు. ప్రధానంగా అభివృద్ధి ఆధారిత ఇండికేటర్ల ప్రాతిపదిక ప్రకారం నిధుల కేటాయింపుకు ప్రాధాన్య నిచ్చారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు సి.వీ. ఆనంద్, వికాస్ రాజ్, సంజయ్ కుమార్, జయేష్ రంజన్, సవ్య సాచి ఘోష్, అహ్మద్ నదీమ్, ముఖ్య కార్యదర్శులు సందీప్ సుల్తానియా, తదితరులు, పాల్గొన్నారు.

# అభ్యర్థుల గెలుపుకోసం పనిచేయండి: బండి

**కరీంనగర్,ఫిబ్రవరి 3:** మాజీ సీఎం కేసీఆర్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం కరీంనగర్ జిల్లాలో బండి సంజయ్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాలు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ శ్రేణులు కష్టపడి అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు.'నేను కేసీఆర్‌ని గజగజ వణికించా. నా తలకాయను కేసీఆర్.. ఆరు ముక్కలు చేస్తానని గతంలో అన్నారు. ఆయన సంగతి తేల్చేందుకు ఫామ్‌హౌస్‌కు వస్తానని చెప్పా. ఫామ్‌హౌస్‌లో ఉన్న కేసీఆర్‌ను బజార్‌కు లాక్కొచ్చా. కేసీఆర్ మెడలు వంచింది నేనే. నేను ఎవరికీ భయపడను. గడీల నుంచి కేసీఆర్‌ను నేనే బయటకు తీసుకువచ్చా' అని బండి సంజయ్ షాకింగ్ కామెంట్స్ చేశారు.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు,సిబ్బందివిధిగా పోస్టర్ బ్యాలెట్ వినియోగించుకోవాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**టుడే తెలంగాణ న్యూస్ (సూర్యాపేట)**
జిల్లాలో మున్సిపల్ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది విధిగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ వి.సి హాల్ నందు జిల్లాలో ని మున్సిపల్ కమీషనర్లు, ఆర్డీవోలు, తాసిల్దార్లతో మున్సిపల్ ఎన్నికల పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 7,8,9 తేదీలలో ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది ఫెసిలిటేషన్ సెంటర్లలో సంబంధిత మున్సిపాలిటీకి చెందిన పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోవాలని, అభ్యర్థులకు పోస్టల్ బ్యాలెట్ జారీ చేసిన తదుపరి సాధారణ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉండదని, కావున అభ్యర్థులు ఇట్టి విషయాన్ని గమనించాలని కలెక్టర్ అన్నారు.




ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె. నారాయణరెడ్డి, ఎన్నికల నోడల్ అధికారులు, ఎలక్షన్ సిబ్బంది సీతారామారావు, డిప్యూటీ సీఈవో శిరీష, డివిజనల్ పిఓ తదితరులు పాల్గొన్నారు

# మున్సిపాలిటీ ఎన్నికల భద్రతపై రాష్ట్ర డీజీపీ వీడియో కాన్ఫరెన్స్

## మున్సిపల్ ఎన్నికల చట్టాలపై పోలీసు అధికారులకు లీగల్ అవగాహన

**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట**
సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా నేపథ్యంలో మున్సిపాలిటీ ఎన్నికల భద్రతపై రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఐపీఎస్ గారి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జిల్లా ఎస్పీలు, పోలీస్ కమిషనర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పోలీసు కార్యాలయం నుండి జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు జిల్లాలోని పోలీసు అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఎన్నికలను పూర్తి శాంతియుతంగా, స్వచ్ఛంగా, పారదర్శకంగా నిర్వహించే ందుకు ప్రతి స్థాయి పోలీసు అధికారి పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని డీజీపీ గారు ఆదేశించారు. గత అనుభ వాలు దృష్టిలో ఉంచుకుని పని చేయాలని గత ఎన్నికల్లో నేరచరిత్ర కలిగిన వ్యక్తులు, రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగార్స్ ను ముందస్తు బైండోవర్ చేయాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాన కలిగి ఉండాలని, ఎన్నికల రోజు మరియు కౌంటింగ్ రోజున ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. విజేత ర్యాలీలపై ముందస్తు నియంత్రణ చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో ఎన్నికల నిర్వహణ కోసం తీసుకుంటున్న చర్యలు, భద్రత పరమైన అంశాల గురించి, బందోబస్తు ఏర్పాట్లు గురించి, పోలింగ్ సామాగ్రి భద్రత, స్ట్రాంగ్ రూమ్ ల భద్రత, గత ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడ్డ వారిపై చర్యలు, ప్రలోభాల నివారణ, చెక్ పోస్ట్ లలో తనిఖీల గురించి ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు వివరించారు.

మద్యం అమ్మకాలు పై నిఘా ఉంచి కేసులు నమోదు చేసినట్లు తెలిపి నారు, నామినేషన్ దశ నుంచి పోలింగ్, కౌంటింగ్, ఫలితాల అనంతరం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకు ండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. విజయోత్సవ ర్యాలీలు నిర్వహణకు అనుమతులు ఇవ్వడంలేదు అని, భానాసంచా, డీజే లపై నిషేదం ఉన్నదని తెలిపినారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడీ, డీఎస్పీలు ప్రసన్న కుమార్, శ్రీనివాస్ రెడ్డి, సీఐలు వెంకటయ్య, రామారావు, ఎలక్షన్స్ సెల్ ఎస్ఐ లు రాంబాబు, అనిల్ రెడ్డి, పోలీస్ ఐటి కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# హైదరాబాద్‌లో ఐటీ ఉద్యోగులకు గుడ్‌న్యూస్ ఆ ప్రాంతంలో కొత్త స్కైవాక్ ట్రాఫిక్ సమస్యలకు చెక్

**హైదరాబాద్:** ఐటీ హబ్‌గా దూసుకెళ్తున్న హైదరాబాద్‌లో రోజు రోజుకూ జనాభా భారీగా పెరిగిపోతోంది. ఐటీ కారిడార్‌లో నిత్యం లక్షల మంది టెకీలు రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో ఉదయం, సాయంత్రం ఆ మార్గాల్లో ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడు తున్నాయి. ఈ ట్రాఫిక్‌ను తగ్గించేందుకు ప్రభుత్వం.. ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, రోడ్డు విస్తరణ పనులను ఎప్పటికప్పుడు చేపడు తూనే ఉంది. అయినప్పటికీ జనం, వాహనాల రద్దీతో.. నగరం లో జనం ట్రాఫిక్ ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. అదే సమయ ంలో ట్రాఫిక్ సమయంలో పాదచారులు నడిచేందుకు, రోడ్డు దాటేందుకు కూడా చాలా కష్టంగా మారుతోంది. ఈ నేపథ్యం లోనే ప్రభుత్వం రద్దీగా ఉండే కీలక ప్రాంతాల్లో స్కైవాక్‌లను ఏర్పాటు చేస్తోంది. విశాలమైన రోడ్లు దాటలేక ఇబ్బంది పడేవా రికి.. ట్రాఫిక్ ఉన్న సమయంలో.. పాదచారులు ఈ స్కైవాక్‌లను ఉపయోగించి.. సులువుగా గమ్యాన్ని చేరుకోవచ్చు.ఇప్పటికే నగరంలోని ప్రధాన కూడళ్లు, కీలక ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన స్కైవాక్‌లపై నగరవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంబంధిం చిన మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. సైబరాబాద్‌లోని రాయదుర్గ్–టీ హబ్ వద్ద కొత్త స్కైవాక్ నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. స్కైవాక్ రెడీ.. ఆ రూట్‌లో ట్రాఫిక్ సమస్యలకు చెక్.. దూసుకెళ్లిపోవచ్చు హైదరాబాద్‌లోని రద్దీగా ఉండే ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ సమస్యలు, పాదచారుల భద్రత, మరింత సౌకర్యంగా నడిచి వెళ్లడం కోసం ఈ స్కైవాక్‌ను నిర్మించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. దీనికి సంబంధించి పోలీస్, ట్రాఫిక్ ఉన్నతాధికారులతో సోమవారం (ఫిబ్రవరి 2) రోజున సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఎం రమేష్.. క్షేత్రస్థాయిలో పర్యటి ంచి పర్యవేక్షించారు.హైదరాబాద్‌లో కొత్త స్కైవాక్.. అధునాతన లిఫ్టులు, ఎస్కలేటర్లతో.. ఈ ప్రాంతంలోనే..!ఈ స్కైవాక్.. రాయ దుర్గ్ నుంచి ప్రారంభమై మెట్రో స్టేషన్, ఐకియా ఫ్లైఓవర్, ఐటీసీ ఎల్ జంక్షన్ మీదుగా టీ-హబ్ వరకు నిర్మించనున్నారు. మెట్రో ప్రయాణికులు, ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు, నగరవాసులతో కిక్కి రిసిపోయి ఉండే ట్రాఫిక్, పాదచారుల భద్రతను దృష్టిలో ఉంచు కుని.. ఈ స్కైవాక్ ప్రాజెక్టును అధికారులు ప్రతిపాదించారు.ఈ స్కైవాక్ నిర్మాణంతో దాదాపు 30 శాతం ట్రాఫిక్ రద్దీని తగ్గించాలని అధికారులు ప్రణాళికలు వేశారు. సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ సహాయంతో ఈ స్కైవాక్ ప్రతిపాదనను అధికారులు రూపొందించారు. ఈ స్కైవాక్ ఫేజ్–1లో భాగంగా 500 మీటర్ల మేర నిర్మించనున్నారు. ఇక టీ–హబ్, మైండ్ స్పేస్ సీ–గేట్‌ను కలుపుతూ 400 మీటర్ల అండ ర్‌పాస్ నిర్మించేందుకు కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.




# మున్సిపల్ ఎన్నికల ఖర్చులపై నిశిత నిఘా

**హనుమకొండ, ఫిబ్రవరి 2 :** మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లపై అభ్యంతరాల పరిశీలన, పరిష్కారం సోమవారం జరిగింది. మంగళవారం ఉపసంహరణలకు చివరి తేదీ. నేడు మధ్యాహ్నం 3 గంటల తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారు. పోలింగ్ తేదీ ఈనెల 11న(మంగళవారం) నుంచి ఎన్నికల ప్రచారంపై అభ్యర్థులు చేసే ఖర్చు లెక్కింపు అధికారికంగా అమలులోకి వస్తుంది. ఎన్నికల ప్రచారానికి గడువు వారం రోజులే. అభ్యర్థుల ఎన్నికల ప్రచారం ఖర్చు పరిమితి, ఎన్నికల అధికారుల లెక్కింపు ఎలా ఉంటుందో చూద్దాం.ఖర్చు పరిమితిపార్టీ అభ్యర్థి అయినా, స్వతంత్ర అభ్యర్థి అయినా ఇద్దరికీ ఖర్చు పరిమితి ఒకేలా ఉంటుంది. నగర పంచాయతీలకు రూ.2లక్షలు, గ్రేడ్3 మున్సిపాలిటీలకు రూ.3లక్షల వరకు, గ్రేడ్ 2 మున్సిపాలిటీలకు రూ.4లక్షల వరకు, గ్రేడ్1 మున్సిపాలిటీలకు రూ.5లక్షల వరకు అభ్యర్థులు ఖర్చు చేయవచ్చు.వీటిని ఖర్చు కింద లెక్కిస్తారు.ఫ్లెక్సీలు, బ్యానర్లు, వాహనాల అద్దె, మైక్ లేదా డీజే, సభలు, సమావేశాల నిర్వహణ, సో షల్ మీడియా ప్రచారం, కార్యకర్తలకు భోజనాలు, తాగునీరుపై పెట్టిన వ్యయాలన్నిటినీ ఎన్నికల ఖర్చు కిందే లెక్కిస్తారు. పార్టీ చేసిన ఖర్చు కూడా అభ్యర్థి ఖర్చుగానే పరిగణిస్తారు. ప్రతీ అభ్యర్థి తప్పనిసరిగా ఎన్నికల ఖర్చుల రిజిస్టర్ నిర్వహించాలి. ఎన్నికల అధికారికి మధ్యలో, ఎన్నికల తర్వాత 30 రోజులలోపు రిజిస్టర్ తప్పక చూపించాలి.పరిమితి మించితే.ఖర్చుల పరిమితి మించితే ఎన్నిక రద్దయ్యే ప్రమాదం ఉంది. అనర్హత వేసే, భవిష్యత్తు ఎన్నికల్లో పాల్గొనకుండా నిషేధం విధించే అవకాశం ఉంది. ఎన్నికల ఖర్చు విషయంలో పార్టీ అభ్యర్థికి ప్రత్యేక సడలింపు అంటూ ఏమీ ఉండదు. స్వతంత్ర అభ్యర్థికీ అదే పరిమితి వర్తిస్తుంది. అభ్యర్థుల ఖర్చులపై అధికారులు గట్టి నిఘా వేసి ఉంచుతారు. ప్రతీ రూపాయి లెక్కిస్తారు. అయితే అభ్యర్థి అనుమతితో లేదా ఆదేశంతో జరిగిన ప్రతీ ఖర్చు కచ్చితంగా లెక్కలోకి వస్తుంది. పార్టీ చేసింది అన్న కారణం చెప్పి తప్పించుకోలేరు.



# ఉద్యోగాలపై త్వరలో సీఎం భారీ ప్రకటన: కాంగ్రెస్ ఎమ్మెల్సీ ప్రకటన

**హైదరాబాద్, ఫిబ్రవరి 03:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఓడించి.. కాంగ్రెస్ పార్టీని గెలిపించింది నిరుద్యోగులేనని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కొలువుల పండగ ఎలా జరిగిందో తెలంగాణ యువతకి తెలుసునన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు ఎందుకు ఇచ్చామంటే యువతకి భరోసా కల్పించేందుకేనని వివరించారు. నోటిఫికేషన్స్ ఇస్తే కొలువు వస్తుందనే భరోసా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిరుద్యోగులకు కల్పించామని చెప్పారు. మంగళవారం నాడు నాంపల్లిలోని గాంధీభవన్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ విలేకర్లతో మాట్లాడుతూ.. కేటీఆర్ 10 ఏళ్లు అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ ఉద్యోగాలను అంగట్లో సరకులు అమ్మినట్టు అమ్మారని విమర్శించారు.10 ఏళ్లలో నిరుద్యోగులను బాధపెట్టిన బీఆర్ఎస్ నేతలు.. ఇప్పుడు సానుభూతి చూపిస్తున్నారంటూ ఆ పార్టీ నాయకులపై మండిపడ్డారు బల్మూరి వెంకట్. వాళ్లకి చిత్తశు ద్ధి ఉంటే 10 ఏళ్లలో అమ్ముకున్న ఉద్యోగాలపై స్పష్టత ఇవ్వాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సవాల్ విసిరారు. తెలంగాణ రాష్ట్రం.. కేసీఆర్, కేటీఆర్ గడీ కాదన్నారు. తాజాగా టీజీపీఎస్సీ వన్ టైమ్ పాస్ వర్డ్ రిజిస్ట్రార్లు ప్రాసెస్ చేస్తుందని వివరించారు. పోలీస్ శాఖలో రిక్రూట్‌మెంట్ చేస్తామంటూ.. ఇప్పుడు ఎవరిని రెచ్చగొట్టటానికి ప్రయత్నం చేస్తున్నారంటూ కేటీఆర్‌ను కాంగ్రెస్ ఎమ్మెల్సీ సూటిగా ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగాలపై సీఎం రేవంత్ రెడ్డి త్వరలోనే భారీ ప్రకటన చేస్తారని చెప్పారు. తప్పుడు ప్రచారాలను నమ్మకండంటూ యువతకు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ హితవు పలికారు



# జాబితాలు విడుదల చేసిన కాంగ్రెస్, బీజేపీ

**- అభ్యర్థులకు సమాచారం అందించిన బీఆర్ఎస్**




**కరీంనగర్:** మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు బీఫారం అందించేందుకు మంగళవారం వరకు గడువు ఉంది. దీంతో ప్రధాన పార్టీలు తమ అభ్యర్థులను ఖరారు చేశాయి. కరీంనగర్ కార్పొరేషన్‌లో బీజేపీ, కాంగ్రెస్ తమ అభ్యర్థుల జాబితాలను విడుదల చేశాయి. బీఆర్ఎస్ తమ అభ్యర్థులకు సమాచారం అందించిందని తెలిసింది.ఇక ప్రచారంపై దృష్టి
కాంగ్రెస్ పార్టీ స్క్రీనింగ్ కమిటీ రెండు విడతలుగా సమావేశమై అభ్యర్థుల విషయమై చర్చించి పార్టీ రాష్ట్ర నాయకత్వానికి జాబితాను అప్పగించింది. సోమవారం రాత్రి జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అభ్యర్థుల జాబితాకు ఆమోదం తెలిపారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు ఖరారు కావడంతో ఇక ప్రచారంపై అన్ని పార్టీలు దృష్టి పెట్టనున్నాయి.బీఆర్ఎస్ అభ్యర్థుల ఎంపిక విషయంలో స్థానిక శాసనసభ్యుడు గంగుల కమలాకర్ అన్నీ తానై వ్యవహరిస్తున్నారు. జిల్లా ఇన్‌చార్జిగా మాజీ ఎంపీ బి. వినోద్‌కుమార్ వ్యవహారాలు పర్యవేక్షిస్తున్నారు. పార్టీలో ఒక్కో స్థానంలో ఇద్దరు, ముగ్గురు చొప్పున నామినేషన్లు వేయగా అభ్యర్థుల జాబితాను అధికారికంగా ప్రకటించకుండా నామినేషన్లను వేసిన వారిని పిలిపించి అభ్యర్థి ఎవరో చెబుతూ మిగతా వారిని ఉపసంహరణ కోసం బుజ్జగిస్తున్నారు. ఎంపిక చేసిన వారికి బీఫారం ఇచ్చినట్లు తెలిసింది.ఎంఐఎం పార్టీ కార్పొరేషన్ పరిధిలో బలమైన శక్తిగా ఉంది. ఆ పార్టీ ఇప్పటికే నలుగురు అభ్యర్థులను ఎంపిక చేసి బీఫారాలు అందజేసింది. మిగతావారి వివరాలను మంగళవారం వెల్లడించే అవకాశముంది.బీజేపీ తన అభ్యర్థుల జాబితాను అధికారికంగా ప్రకటించింది. జిల్లా నుంచి త్రిసభ్య కమిటీ పార్టీ నిర్వహించిన సర్వేల ఆధారంగా 66 మంది అభ్యర్థుల జాబితాను రూపొందించింది. ఈ జాబితాను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ఖరారు చేశారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రచారానికి సోమవారం శ్రీకారం చుట్టారు.

# ప్రాణాలతో చెలగాటం వద్దు హైదరాబాద్ సీపీ సజ్జనార్ వార్నింగ్



**హైదరాబాద్ :** సోషల్ మీడియాలో పాప్యులారిటీ కోసం పాకులాడుతున్న నేటి యువత ప్రాణాలతో చెలగాట మాడుతున్నా మనే విషయాన్ని కూడా గుర్తించలేకపో తోంది. ఇందుకు ఎన్నో ఉదాహరణలు నెట్టింట కుప్పలు తెప్పలుగా ఉన్నాయి. అయితే మూర్ఖత్వానికి పరాకాష్టగా నిలిచిన ఓ యువకుడి వీడియోను హైదరాబాద్ సీపీ సజ్జనార్ తాజాగా నెట్టింట పంచుకున్నారు. ఇలాంటి పనులు చేసి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని హెచ్చరించారు.వీడియోలో కనిపించిన దాని ప్రకారం, రైలు వచ్చే ముందు ఓ యువకుడు పట్టాలపై నిలబడ్డాడు. సరిగ్గా రైలు వస్తోందనంగా అతడు పట్టాల మధ్యలో బోర్లా పడుకున్నాడు. రైలు తనకు తగలకుండా కింద పడుకుని అత్యంత ప్రమాదకరంగా స్టంట్ చేశాడు. అదృష్టవశాత్తూ పట్టాల మధ్య ఉన్న అతడికి తగలకుండానే రైలు పైనుంచి వెళ్లిపోయింది. ఆ తరువాత మెల్లగా లేచిన అతడు ఏదో ఘనకార్యం చేసినట్టు చేతులను పైకి లేపి గట్టిగా అరిచాడు. ఇక అక్కడే ఉన్న అతడి స్నేహితులు కూడా అరపులు, కేకలతో యువకుడిని ప్రోత్సహించారు.ఈ వీడియోను షేర్ చేసిన సీపీ సజ్జనార్ వైరల్ మోజులో పడి కొట్టుకుపోతున్న యువతను ప్రమాదాలను కొనితెచ్చుకోవద్దని హెచ్చరించారు. వైరల్ పిచ్చితో ఇలాంటి పనులు చేయడం సాహసం అనిపించుకోదని హితవు పలికారు. ఇది మూర్ఖత్వానికి పరాకాష్ట అని తేల్చి చెప్పారు. ఒక్క సెకెను తేడా జరిగినా ప్రాణాలు గాల్లో కలిసిపోతాయని గట్టి వార్నింగ్ ఇచ్చారు.ఇక వీడియోపై జనాలు కూడా పెద్ద ఎత్తున స్పందిస్తున్నారు. కట్టుతప్పుతున్న యువతకు చట్టప్రకారం గట్టిగా బుద్ధి చెబితే ఇలాంటి ఉదంతాలకు అడ్డుకట్ట పడుతుందని అన్నారు.

# ఎన్నికల కోడ్‌ను గాలికొదిలేసి




**మక్తల్, ఫిబ్రవరి 03 :** మున్సిపల్ సాధారణ ఎన్నికలలో భాగంగా అభ్యర్థులు బీ ఫామ్స్ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేస్తున్న క్రమంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తూ పోటాపోటీగా నినాదాలు చేశారు. ఈ సంఘటన మంగళవారం మక్తల్ మున్సిపల్ కార్యాలయం ముందు చోటుచేసుకుంది.వివరాలలోకి వెళ్తే.. మున్సిపల్ రెండవ సాధారణ ఎన్నికల్లో భాగంగా మంగళవారం ఉదయం మక్తల్ మున్సిపల్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ, బీజేపీ పార్టీలకు చెందిన 16 వార్డులలో ఎన్నికల బరిలో నిలిచినటువంటి, అభ్యర్థులు బీ ఫామ్స్ అందజేయడం కోసం మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. బీ ఫామ్స్ అందజేసిన అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ కార్యాలయం ముందే కాంగ్రెస్ నినాదాలు చేస్తూ కోడ్‌ను ఉల్లంఘించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల తరహాలోనే బీజేపీకి చెందిన నాయకులు, ఎన్నికల పోటీల్లో నిలిచినటువంటి అభ్యర్థులు సైతం బీజేపీ నినాదాలు చేస్తూ భారత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా.రెండు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, తమ పార్టీ అభ్యర్థులతోపాటు మున్సిపల్ కార్యాలయం ముందు భారీ ఎత్తున రాజకీయ పార్టీ నినాదాలు చేస్తుంటే, వారిని నివారించాల్సిన మున్సిపల్ ఎన్నికల కార్యాలయ సిబ్బంది అటువైపు కన్నెత్తి చూడకపోవడం, తీవ్ర విమర్శలకు దారి తీసింది. బీఫామ్ అందజేయడానికి వచ్చిన అభ్యర్థితోపాటు, ఒకరిని అనుమతించాల్సి ఉండగా, ఇవేవీ పట్టించుకోకుండా ఒక్కసారిగా కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు పెద్ద సంఖ్యలో మున్సిపల్ కార్యాలయంలోకి వచ్చి, అభ్యర్థుల వెంబడి కార్యాలయంలో గుమి కూడడంతోపాటు, ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా, రాజకీయ పార్టీ స్లోగన్స్ చేస్తున్నా సరే నివారించడంలో మున్సిప˘ల్ ఎన్నికల అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. దీన్నిబట్టి మున్సిపల్ ఎన్నికల అధికారులు సైతం పార్టీ, బీజేపీ పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతున్నారని, విమర్శలు వెల్లువెత్తాయి.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న పవన్ సతీమణి



**వరంగల్, ఫిబ్రవరి 03:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సతీమణి అన్నా లెజినోవా.. వరంగల్ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. మంగళవారం నాడు ఆలయానికి విచ్చేసిన అన్నా లెజినోవాకు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. దేవాలయంలో తొలుత ఆదిశంకరాచార్యులు, వల్లభ గణపతిని ఆమె దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత ఆలయంలోని మండపంలో అన్నా లెజినోవాకు అర్చకులు, వేదపండితులు ఆశీర్వచనం పలికి.. అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# నెయ్యి కల్తీ వ్యవహారం ఏపీ కేబినెట్‌లో సిట్ నివేదికపై చర్చ



**అమరావతి, ఫిబ్రవరి 3:** ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం కొనసాగుతోంది. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో నెయ్యి కల్తీ వ్యవహారంపై సిట్ ఇచ్చిన నివేదిక, లేఖ, ఛార్జ్‌షీట్‌పై ఏపీ మంత్రివర్గ సమావేశంలో సుదీర్ఘ చర్చ జరిగింది. (మంగళవారం) ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో లడ్డూ ప్రసాదంలో రసాయనాలు కలిపిన విధానం, వివిధ విభాగాల తప్పిదాలను వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి 11 పేజీలతో సిట్ నివేదికను అందజేసింది.నివేదికలో సిట్ పేర్కొన్న అంశాలపై కేబినెట్‌లో చర్చిస్తున్నారు. లడ్డూలో కల్తీ నెయ్యి వాడకంలో విస్తుపోయే అంశాలు బయటపడుతున్నాయని మంత్రులు చెబుతున్నారు. అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్‌ను కేబినెట్‌కు పిలిపించారు. సిట్ నివేదిక ఆధారంగా న్యాయపరమైన చర్యలపై అడ్వకేట్ జనరల్‌తో చర్చించారు. నివేదికలోని ప్రతి అంశంపై లోతుగా మంత్రివర్గంలో చర్చ జరుగుతోంది. ప్రభుత్వం తరఫున ఈ కేసులో ఏవైనా ఇంప్లీడ్ అవకాశాలు ఉన్నాయా? అనే అంశంపైనా ఆరా తీస్తోంది కేబినెట్. సూత్రధారులను వదిలేశామని వస్తున్న ఆంధ్రజ్యోతి కథనంపై కేబినెట్ దృష్టి సారించింది. డీజీపీని కూడా సమావేశానికి పిలిపించి చర్చిస్తున్నారు మంత్రులు. సిట్ రాసిన లేఖ, ఛార్జ్‌షీట్, నెయ్యిలో రసాయనాల మిశ్రమం వంటి వివరాలపై మంత్రివర్గం చర్చిస్తోంది.

# ఏపీ మంత్రివర్గ సమావేశం చర్చిస్తున్న అంశాలివే



**అమరావతి, ఫిబ్రవరి 3:** ఏపీ మంత్రివర్గ సమావేశం మంగళవారం ప్రారంభమైంది. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో అజెండాలోని అంశాలకంటే నాన్ అజెండా అంశాలపైనే ఎక్కువగా చర్చ జరుగుతోంది. తిరుమల లడ్డూ ప్రసాదంపై సిట్ ఛార్జ్‌షీట్, ప్రభుత్వానికి రాసిన లేఖ అంశంపై కూడా చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. గత మంత్రి మండలి సమావేశాల్లోనూ ఈ అంశంపై చర్చ రాగా.. నివేదిక వచ్చాక దీనిపై మాట్లాడుదామని సీఎం చెప్పడంతో అప్పట్లో వాయిదా పడింది.ఇదిలా ఉండగా, సిట్ నివేదిక ఆధారంగా కూటమి పార్టీలు వేసిన ఫ్లెక్సీలు, వైసీపీ నేతల నోటి దురుసు వ్యాఖ్యలతో తలెత్తిన పరిస్థితులపైనా కేబినెట్‌లో చర్చిస్తున్నట్లు సమాచారం. ఇక, కేబినెట్ సమావేశంలో కేవలం నాలుగు అంజెడా అంశాలు మాత్రమే ఉన్నాయి. జలవనరుల శాఖలో ప్రాజెక్టుల మెయింటెనెన్స్‌కు సవరించిన పరిపాలన అనుమతులకు మంత్రిమండలి ఆమోదం తెలుపనుంది. విద్యుత్ శాఖకు సంబంధించిన పలు నిర్ణయాలకు మంత్రిమండలిలో ఆమోద ముద్ర పడనుంది.

# నాటుకోడి ధరలపై ఎంపీ అవినాశ్‌రెడ్డి ఆవేదన



**ఢిల్లీ, ఫిబ్రవరి 3 :** పార్లమెంట్ శీతకాల సమావేశాలు జరుగుతున్నాయి. ఈ సమావేశాలకు కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్లమెంట్ వేదికగా నాటుకోడి మాంసం ధరల పెరుగుదలపై అవినాశ్‌రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో నాటుకోడి మాంసం ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని ప్రస్తావించారు. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.మటన్ కంటే నాటుకోడి ఖరీదా? .అవినాశ్‌రెడ్డి మాట్లాడుతూ.. మటన్ ధరలకంటే నాటుకోడి మాంసం ధరలు ఎక్కువగా ఉంటే, కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తోందని పార్లమెంటులో ప్రశ్నించారు. ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన నాటుకోడి మాంసం, ప్రస్తుతం సామాన్యులకు అందని స్థాయికి చేరిందని అవినాశ్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.ఒక్క మాటలో తేల్చేసిన కేంద్రం.ఈ ప్రశ్నకు కేంద్రప్రభుత్వం తరఫున కేంద్రమంత్రి లలన్ సింగ్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. నాటుకోడి మాంసం ధరలు మటన్ కంటే ఎక్కువగా ఉన్నాయనే ఆరోపణలను లలన్ సింగ్ పూర్తిగా ఖండించారు.కేంద్రం తెలిపిన వివరాలిలా.మటన్ ధర రూ. 900 వరకు, నాటుకోడి మాంసం ధర సగటున రూ. 500 మాత్రమే ఉందని స్పష్టం చేశారు. ఈ ధరల ప్రకారం.. నాటుకోడి మాంసం మటన్ కంటే తక్కువ ధరకే లభిస్తున్నట్లు లలన్ సింగ్ తెలిపారు.రాజకీయ వర్గాల్లో చర్చ..ఈ అంశం ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రంలో ధరల వాస్తవ పరిస్థితి వేరు, కేంద్రం చెప్పిన గణాంకాలు వేరనే విషయంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నాటుకోడి మాంసం ధరలపై పార్లమెంట్‌లో కడప ఎంపీ అవినాశ్‌రెడ్డి లేవనెత్తిన ప్రశ్న, కేంద్ర, రాష్ట్రాల మధ్య ధరల వాస్తవ పరిస్థితులపై మరోసారి చర్చకు తెరలేపింది. కేంద్రం మాత్రం అధికారిక గణాంకాలతో ఒక్క మాటలో సమాధానం ఇవ్వడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

# సీఎం చంద్రబాబుపై దుర్భాషలు మాజీ మంత్రి కాకాణికి నోటీసులు



**నెల్లూరు, ఫిబ్రవరి 3:** మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డి నివాసానికి పోలీసులు వెళ్లారు. ఆయనకు అధికారులు నోటీసులు అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు (, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో పరుష పదజాలంతో దుర్భాషలాడిన ఆరోపణలపై టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుల నేపథ్యంలో నెల్లూరు రూరల్, పొదలకూరు, మనుబోలు పోలీస్ స్టేషన్లలో కాకాణిపై కేసులు నమోదయ్యాయి.సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే సోమిరెడ్డి తల్లిదండ్రులపైనా కాకాణి దుర్భాషలాడారు. ఈ నేపథ్యంలో పోలీసులు మంగళవారం కాకాణి నివాసానికి వెళ్లి, ఆయనతో మాట్లాడిన అనంతరం నోటీసులు అందజేశారు. ఈ కేసుల్లో విచారణకు సహకరించాలని, అవసరమైన వివరాలు అందించాలని పోలీసులు స్పష్టం చేశారు. ఈ ఘటనతో నెల్లూరు జిల్లాలో రాజకీయం మరింత వేడెక్కింది.నోటీసులపై కాకాణి..పోలీసులు నోటీసులు ఇచ్చారని.. ఈరోజు సాయంత్రమే విచారణకు రావాలని చెప్పారని మాజీ మంత్రి కాకాణి తెలిపారు. తాను సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలకు గాను విచారణకు పిలిచినట్లు తెలిపారు. ఏ అంశంలో తాను ఆరోపణలు చేశానో స్పష్టంగా చెప్పాలని పోలీసులను అడిగానని చెప్పారు. ఏ అంశంలో విచారణకి రమ్మన్నారో చెబితే, వాటికి సంబంధించిన ఆధారాలు తీసుకువెళతానన్నారు. అయితే, ఎఫ్ఐఆర్‌లో ఏ అంశం ఉందనేది స్పష్టత లేదన్నారు. కేసుకు సంబంధించిన వివరాలు ఇస్తే, విచారణకు హాజరవుతానని కాకాణి గోవర్ధన్ స్పష్టం చేశారు.

# అలాంటి వారికి పోలీసు ట్రీట్మెంట్ ఖాయం



**అమరావతి, ఫిబ్రవరి 3:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనకు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనకు ఎలాంటి పొంతన లేదని హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. మంగళవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. గత రెండు రోజుల్లో జరిగిన పరిణామాలను ప్రజలు నిశితంగా పరిశీలిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం పార్టీ కార్యకర్తల కోపాన్ని అదుపు తప్పకుండా సంయమనం పాటించేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు.నాయకులకు వాస్తవాలను వివరించి, రాష్ట్రాభివృద్ధి లక్ష్యాలను గుర్తు చేసి.. వైసీపీ ఉచ్చులో పడకుండా నియంత్రించామన్నారు హోంమంత్రి. టీడీపీ కార్యకర్తలను గత 20 నెలలుగా పూర్తి అదుపులో పెట్టాం కాబట్టే రాష్ట్రంలో మంచి వాతావరణం నెలకొందని తెలిపారు. కార్యకర్తల కడుపు మంటను అర్థం చేసుకున్నప్పటికీ, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడకుండా సరైన సమయంలో హితబోధ చేసిన నాయకుడు చంద్రబాబు అని అనిత కొనియాడారు. గతంలో 'బోసు డీకే' అనే పదానికి బూతు సృష్టించి టీడీపీ కార్యాలయంపై జగన్ దాడి చేయించారని గుర్తుచేశారు. ఆ పదానికే తన కార్యకర్తలకు బీపీలు వచ్చాయని జగన్ సమర్థించుకున్నారని మంత్రి తెలిపారు.వైసీపీ నేతలు అసభ్య పదజాలంతో దూషిస్తుంటే కూడా తమ అధినేత ఇప్పటికీ సంయమనం పాటించమని సూచిస్తున్నారని హోంమంత్రి అన్నారు. హింసను, విధ్వంసాన్ని ప్రోత్సహించి ప్రజలను జగన్ భయభ్రాంతులకు గురిచేశారని విమర్శించారు. బూతులు, హింసాత్మక చర్యలతో వైసీపీ నేతలను ప్రోత్సహించారే తప్ప ఏనాడైనా తప్పని చెప్పారా అంటూ జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఒక క్రిమినల్ ఆలోచనా విధానాలను, విజనరీ ఆలోచనలను అర్థం చేసుకున్నారని అన్నారు. క్రిమినల్ ఆలోచనలతో రాష్ట్రంలో అలజడి సృష్టించేందుకు వైసీపీ యత్నిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తప్పు చేయాలనే ఆలోచన రావాలంటేనే భయపడేలా రాజకీయ రౌడీలకు పోలీసు ట్రీట్మెంట్ ఇస్తామని మంత్రి అనిత వార్నింగ్ ఇచ్చారు.

# అధిక ధరలకు మద్యం విక్రయిస్తే చర్యలు



**అమరావతి, ఫిబ్రవరి 3 :** ఏపీలో అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారంటూ వస్తున్న ఫిర్యాదులపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్(ట్విట్టర్) వేదికగా ట్వీట్ పెట్టారాయన. కాకినాడ జిల్లాతోపాటు రాష్ట్రం నలుమూలల నుంచి ఈ తరహా ఫిర్యాదులు వస్తున్నాయని ప్రస్తావించారు.అధిక ధరలకు మద్యం విక్రయాలు చేపట్టడం నిబంధనలకు విరుద్ధమని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. అది ప్రభుత్వానికి చెడ్డ పేరు కూడా తెస్తోందని పేర్కొన్నారు. మద్యం విక్రయాల వ్యవహారంలో దుకాణదారులు కచ్చితంగా నిబంధనలు పాటించాలని ఆదేశించారు. సంబంధిత శాఖ అధికారులు మద్యం దుకాణాలపై నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని మార్గనిర్దేశం చేశారు. అధిక ధరలకు విక్రయించే మద్యం వారిపై చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులకు పవన్ కల్యాణ్ సూచించారు.

# వైసీపీ నేతలకు వరుస షాకులు కేసులు నోటీసులతో ఉక్కిరిబిక్కిరి తాజాగా మరో ఇద్దరు




**అమరావతి, ఫిబ్రవరి 3:** ఏపీ రాజకీయాలు హాట్ హాట్‌గా సాగుతున్నాయి. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి కేసు అధికార, విపక్ష పార్టీల మధ్య నిప్పు రాజేసింది. దీంతో మాటల తూటాలు, ఇళ్లపై దాడులు, కేసులు.. ఇలా ఏపీ రాజకీయం మొత్తం వేడెక్కిపోయింది. ఈ క్రమంలోనే విపక్ష వైసీపీ నేతలకు వరుస షాకులు తగులుతున్నాయి. ఇప్పటికే మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్ మీద కేసులు నమోదు కాగా.. తాజాగా మరికొందరు మాజీ మంత్రులు కూడా కేసులు, నోటీసులతో ఉక్కిరిబిక్కిరయ్యే పరిస్థితి.తాజాగా మాజీ మంత్రి విడదల రజినీపై కేసు నమోదైంది. జనవరి 30వ తేదీన విడదల రజిని అనుచరులు, టీడీపీ నాయకుల మధ్య గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో టీడీపీ నేతలు విడదల రజినీపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా యడ్లపాడు పోలీసులు విడదల రజినితో పాటుగా 21 మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై కేసు నమోదు చేశారు.విడదల రజినిపై కేసు, కాకాణికి నోటీసులుమరోవైపు వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. కాకాణి ఇంటికి వెళ్లిన పోలీసులు.. ఆయనకు నోటీసులు అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ టీడీపీ నేతలు చేసిన ఫిర్యాదు ఆధారంగా.. కాకాణిపై కేసులు నమోదయ్యాయి. నెల్లూరు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలోనే విచారణకు రావాలంటూ కాకాణి గోవర్ధన్ రెడ్డికి పోలీసులు నోటీసులు ఇచ్చారు.వాస్తవాలు మాట్లాడితే దాడులు చేస్తారా: జోగి రమేష్‌బొల్లా బ్రహ్మనా యుడిపై కేసు.అటు వినుకొండ మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత బొల్లా బ్రహ్మనా యుడుపైనా కేసు నమోదైంది. వినుకొం డ పోలీసులు బొల్లా బ్రహ్మనాయుడు మీద కేసు నమోదు చేశారు. జనవరి 31వ తేదీ వినుకొండలోని వెంకటేశ్వ రస్వామి ఆలయంలో బొల్లా బ్రహ్మనా యుడు, ఇతర వైసీపీ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భ గా తోపులాట జరగ్గా.. ఓ కానిస్టేబుల్‌ను వైసీపీ నేతలు తోసేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనలో కానిస్టేబుల్ గాయపడినట్లు చెప్తున్నారు. ఈ కానిస్టేబుల్ ఫిర్యాదు ఆధారంగానే బొల్లా బ్రహ్మనాయుడుతో పాటుగా 27 మంది వైసీపీ నేతలపై వినుకొండ పోలీసులు కేసు నమోదు చేశారు.

# అమెరికాతో వాణిజ్య ఒప్పందం ప్రధానికి సీఎం చంద్రబాబు అభినందనలు



**అమరావతి, ఫిబ్రవరి 3:** భారత్ – అమెరికాల మధ్య కుదిరిన చారిత్రక వాణిజ్య ఒప్పందాన్ని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వాగతించారు. ఈ ఒప్పందం ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి చారిత్రాత్మక మైలురాయి అని ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ( గ్రావీ వీశీఎఱ) నాయకత్వంలో ఈ ఒప్పందం కుదరడంపై సీఎం హృదయపూర్వక అభినందనలు తెలిపారు. సుంకాలను 18 శాతానికి తగ్గించడం ద్వారా ప్రపంచంలోని రెండు గొప్ప ప్రజాస్వామ్య దేశాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని సీఎం పేర్కొన్నారు.చంద్రబాబు ట్వీట్..అమెరికాతో చారిత్రక వాణిజ్య ఒప్పందం చేసుకోవటంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి అభినందించారు. సుంకాలను 18% శాతానికి తగ్గించడం ప్రపంచంలోని రెండు గొప్ప ప్రజాస్వామ్య దేశాల మధ్య బంధాన్ని బలోపేతం చేస్తుందన్నారు. నిరంతరం ప్రపంచ వృద్ధిని కాంక్షించేలా ఈ దార్శనిక నిర్ణయం ఉందని వెల్లడించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ ఆర్థికశక్తి కేంద్రంగా తన పాత్రను సుస్థిరం చేసుకుంటోందన్నారు సీఎం. భారత ఎగుమతుల్లో పోటీతత్వాన్ని గణనీయంగా పెంచేలా ఒప్పందం ఉందన్నారు. ఈ చారిత్రాత్మక ఒప్పందం ఏపీ సహా దేశ యువత, రైతులకు అపారమైన అవకాశాలను సృష్టిస్తుందని సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పోస్టు చేశారు.

# జనసేన విచారణ కమిటీ ముందుకు అరవ శ్రీధర్, మధ్యలోనే బయటకు



**అమరావతి, ఫిబ్రవరి 3:** రైల్వేకోడూరు జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ విచారణ కమిటీ ముందు హాజరయ్యారు. అరవ శ్రీధర్ మీద ఓ మహిళ లైంగిక ఆరోపణలు చేసిన నేపథ్యంలో జనసేన పార్టీ ముగ్గురు సభ్యులతో విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ వ్యవహారంపై విచారణ కమిటీ ముందు హాజరై వివరణ ఇవ్వాల్సిందిగా అరవ శ్రీధర్ ను జనసేన అధిష్టానం ఆదేశించింది. వారం రోజులు గడువు ఇచ్చింది. ఈ క్రమంలోనే ఎమ్మెల్యే అరవ శ్రీధర్ జనసేన విచారణ కమిటీ ముందు హాజరయ్యారు. అయితే సమావేశం మధ్యలోనే ఎమ్మెల్యే అరవ శ్రీధర్ బయటకు వచ్చేసినట్లు తెలిసింది. బయట విలేకర్లతో మాట్లాడుతూ.. తన వివరణ మొత్తం అధిష్టానానికి చెప్పినట్లు అరవ శ్రీధర్ తెలిపారు. అన్ని వివరాలు సమర్పించానని.. పార్టీ నిర్ణయం తీసుకుంటుందంటూ అక్కడి నుంచి వెళ్లిపోయారు. మరోవైపు జనసేన పార్టీ జనరల్ బాడీ మీటింగ్‌లోనూ అరవ శ్రీధర్ వ్యవహారం చర్చకు వచ్చినట్లు తెలిసింది. ఈ విషయం మీద డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సీరియస్ అయినట్లు సమాచారం. ఈ క్రమంలోనే రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ విచారణ కమిటీ ముందు హాజరై తన వివరణ తెలియజేశారు. ఈ వివరణ ఆధారంగా అరవ శ్రీధర్ విషయంలో జనసేన పార్టీ చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నాయి.మరో వీడియో విడుదల చేసిన బాధితురాలుమరోవైపు అరవ శ్రీధర్ మీద ఆరోపణలు చేసిన బాధితురాలు మరో వీడియో విడుదల చేశారు. ఈ విషయాన్ని రాజకీయం చేయవద్దంటూ ఈ వీడియోలో బాధితురాలు కోరారు. జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రతిష్టకు భంగం కలిగించవద్దంటూ కోరారు. పవన్ కళ్యాణ్ అంటే తనకు ఎంతో గౌరవం ఉందని.. ఈ విషయంలో ఆయనకు ప్రమేయం లేదన్నారు. ఇదే సమయంలో అరవ శ్రీధర్ మీద మరికొన్ని ఆరోపణలు చేశారు. అధికారం, డబ్బుతో తనను లోబరుచుకోవాలని చూస్తున్నారని.. తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. వాస్తవాలు వెలుగులోకి రావాలంటే.. అరవ శ్రీధర్, తన ఫోన్లలోని డేటాను పరిశీలిస్తే నిజానిజాలు తెలుస్తాయంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మరోవైపు అరవ శ్రీధర్ మద్దతుదారులు మాత్రం దీని వెనుక కుట్ర కోణం ఉందని ఆరోపిస్తున్నారు. ఆ మహిళ ఏదో ఆశించి అరవ శ్రీధర్ మీద ఆరోపణలు చేస్తున్నారని మండిపడుతున్నారు. అరవ శ్రీధర్‌ను రాజకీయంగా దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపిస్తున్నారు.

# అజిత్ పవార్ మరణం ప్రైవేట్ జెట్ కంపెనీకి షాక్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ విమాన ప్రమాదంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్(డీజీసీఏ) దర్యాప్తును ముమ్మరం చేసింది. వీఎస్ఆర్ వెంచర్స్‌పై స్పెషల్ ఆడిట్‌కు ఆదేశించింది. ఫిబ్రవరి 15వ తేదీలోగా ఆడిట్ పూర్తి చేసే అవకాశం కనిపిస్తోంది. ఆడిట్‌లో భాగంగా వీఎస్ఆర్ కంపెనీకి చెందిన బ్యాలెన్స్ షీట్స్, లాగ్ బుక్స్‌ను అధికారులు చెక్ చేయనున్నారు. ఈ చెకింగ్స్ ద్వారా ప్రమాదానికి గురైన విమానానికి సంబంధించిన మెయిన్‌టెన్స్ వివరాలు తెలుసుకోనున్నారు. ప్రోటోకాల్ ప్రకారం లాగ్ బుక్ ఫిల్ చేస్తున్నారా? లేదా గుర్తించనున్నారు. మరో వైపు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) కూడా ప్రమాదానికి గల కారణాలను అన్వేషిస్తోంది.కాగా, అజిత్ పవార్ లియర్‌జెట్ 45ఌ= విమానంలో ప్రయాణిస్తూ ప్రమాదానికి గురయ్యారు. ఈ లియర్‌జెట్ 45ఌ= విమానం వీఎస్ఆర్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందినది. విమానాలను అద్దెకు ఇచ్చే అతి పెద్ద సంస్థలలో వీఎస్ఆర్ ప్రైవేట్ లిమిటెడ్ కూడా ఒకటి. ప్రమాదం జరిగిన తర్వాత సంస్థ యజమాని వీకే సింగ్ మీడియాతో మాట్లాడుతూ.. 'నా దగ్గర ఉన్న విమానాలు అన్నీ చాలా మంచి కండీషన్‌లో ఉన్నాయి. అలాంటి వాటిని ఎందుకు నిలిపివేస్తాను. లియర్‌జెట్ విమానాలకు ప్రపంచవ్యాప్తంగా మంచి పేరుంది. అలాంటి వాటిని నేను కచ్చితంగా నిలిపివేయను' అని స్పష్టం చేశారు.ఇంతకీ ఏం జరిగిందంటే..అజిత్ అనంతరావు పవార్ జనవరి 28వ తేదీన బారామతిలో జరిగే ఓ కార్యక్రమానికి వీఎస్ఆర్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన లియర్‌జెట్ 45ఌ= విమానంలో బయలుదేరారు. బారామతి ఎయిర్‌పోర్టు వద్ద విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. ల్యాండ్ కావాల్సిన విమానం మళ్లీ గాల్లోకి లేచింది. ఉదయం 8.45 గంటల సమయంలో నేలపై పడి పేలిపోయింది. అజిత్ పవార్‌తో పాటు మరో నలుగురు ఈ ప్రమాదంలో చనిపోయారు.

# అమెరికాతో ట్రేడ్ డీల్‌పై సుమోటో ప్రకటనకు కేంద్రం హామీ




**న్యూఢిల్లీ:** భారత్-అమెరికా మధ్య ట్రేడ్ డీల్‌పై కేంద్రం సుమోటో ప్రకటన చేస్తుందని కేంద్ర మంత్రి జేపీ నడ్డా (జీూ చీఱుఱు) హామీ ఇచ్చారు. దీనిపై సభలో చర్చకూ తాము సిద్ధమేనని తెలిపారు. వ్యవసాయ రంగం గురించి, రష్యా నుంచి చమురు కొనుగోలును నిలిపివేసే అంశాలపై ప్రతిపక్ష ఎంపీలు రాజ్యసభలో మంగళవారం నాడు ఆందోళన వ్యక్తం చేశారు. ట్రేడ్ డీల్ వివరాలు వెల్లడించాలని నినాదాలు చేశారు. దీంతో సుమోటా ప్రకటనకు ప్రభుత్వం సిద్ధమేనని నడ్డా సమాధానం ఇచ్చారు.'సుంకాలపై అమెరికా అధ్యక్షుడు సోమవారం రాత్రి ట్వీట్ చేశారు. ప్రధానమంత్రి మోదీని తన నిజమైన మిత్రుడిగా పేర్కొన్నారు. ఆ తర్వాత ట్రేడ్ డీల్‌పై అమెరికా అధ్యక్షుడికి కృతజ్ఞతలు చెబుతూ మోదీ ట్వీట్ చేశారు. ఈ ట్రేడ్ డీల్‌పై ప్రభుత్వం సుమోటో ప్రకటన చేస్తుంది. దానిపై చర్చ కూడా జరుపుతుంది' అని నడ్డా తెలిపారు. సమగ్రమైన ప్రకటన చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పుడు కాంగ్రెస్, ఇండి కూటమి వైఖరి బాగోలేదని తప్పుపట్టారు. ప్రజాస్వామ్యాన్ని బెదిరించేలా వారి వైఖరి ఉందని, కాంగ్రెస్ బాధ్యత లేకుండా వ్యవహరిస్తోందన్నారు. వారి మాటల్లో అసహనం కనిపిస్తోందని విమర్శించారు.కౌగిలింతల దౌత్యం: జైరామ్ రమేష్‌దీనికి ముందు కాంగ్రెస్ ఎంపీ రణ్‌దీప్ సుర్జేవాలా మీడియాతో మాట్లాడుతూ.. భారత్-అమెరికా ట్రేడ్ డీల్‌తో రైతులను ప్రభుత్వం వంచించిందని ఆరోపించారు. దీనిపై రాజ్యసభలో తమ నేతలు నిరసన తెలియజేస్తారని చెప్పారు. జైరామ్ రమేష్ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దౌత్యాన్ని 'కౌగిలింతల దౌత్యం'గా అభివర్ణించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్-పాక్ మధ్య ఘర్షణను నిలిపివేసినట్టు పదేపదే ప్రకటించుకున్న అమెరికా అధ్యక్షుడికి మోదీ పూర్తిగా లొంగిపోయారని విమర్శించారు.

# లోక్ సభలో గందరగోళం- రాహుల్ ఆర్మీ మాజీ చీఫ్ పుస్తకంపై వివాదం



**న్యూఢిల్లీ:**భారత్--చైనా సరిహద్దు ఉద్రిక్తతల అంశం మరోసారి లోక్‌సభలో చర్చనీయాంశంగా మారింది. 2020లో లద్దాఖ్‌లో జరిగిన ఘర్షణలు, ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ ఎంఎం నరవణె రాసిన ఆత్మకథలోని విషయాలపై విపక్ష నేత రాహుల్ గాంధీ ప్రస్తావన చేయడంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం చెలరేగడంతో సభను కాసేపు వాయిదా వేయాల్సి వచ్చింది. ఆ తర్వాత బుధవారానికి లోక్‌సభ వాయిదా పడింది.దేశ భద్రతకు అత్యంత కీలకం: రాహుల్‌బడ్జెట్ సమావేశాల సందర్భంగా మంగళవారం మాట్లాడిన రాహుల్ గాంధీ, దేశ భద్రత అంశమే తన చర్చకు కారణమని స్పష్టం చేశారు. నరవణె రాసిన ఆత్మకథకు సంబంధించిన ఒక మ్యాగజైన్ కథనాన్ని తాను ధ్రువీకరించానని, అందులో ఉన్న విషయాలు దేశ భద్రతకు అత్యంత కీలకమని పేర్కొన్నారు. చైనా-భారత్ సరిహద్దు పరిస్థితులు, ప్రధానమంత్రి స్పందన వంటి అంశాలపై నిజాలు బయటకు రావాల్సిన అవసరం ఉందని అన్నారు.నన్నెందుకు ఆపుతున్నారు? రాహుల్"రాష్ట్రపతి ప్రసంగంలో జాతీయ భద్రత ప్రధాన అంశం. చైనా, పాకిస్థాన్‌లతో మన సంబంధాలు దేశ భవిష్యత్తుకు కీలకం.అమెరికా, భారత్ మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీస్పందించారు. ప్రధాని మోదీ అమ్ముడుపోయినట్లు పేర్కొన్నారు. ట్రంప్ వత్తిడికి మోదీ తలొగ్గినట్లు ఆరోపించారు. పార్లమెంట్ ఆవరణలో రిపోర్టర్లతో రాహుల్ మాట్లాడారు. ఎప్‌స్టీన్ ఫైల్స్ కేసు వల్ల ప్రధాని మోదీ తీవ్ర వత్తిడిలో ఉన్నట్లు ఆరోపించారు. అదానీపై అమెరికాలో కేసు కొనసాగుతున్న నేపథ్యంలో కూడా మోదీ ఆందోళనలో ఉన్నట్లు రాహుల్ పేర్కొన్నారు. మోదీజీ భయపడుతున్నారని, నాలుగు నెలలుగా వాణిజ్య ఒప్పందం స్తంభించిందని, కొన్ని కారణాల తప్ప ఏమీ మారలేదని, నిన్న సాయంత్రం ఒప్పందం కుదుర్చుకున్నారని గాంధీ అన్నారు.నరేంద్ర మోదీపై తీవ్రమైన వత్తిడి ఉన్నట్లు రాహుల్ తెలిపారు. మోదీ ఇమేజ్‌కు చెందిన బెలూన్ వేల కోట్లతో తయారైందని, అది ఏ క్షణమైనా పేలుతుందని ప్రతిపక్ష నేత అన్నారు. మన ప్రధాని అమెరికా వత్తిడికి తలొగ్గారని, భారత దేశ ప్రజలు దీని గురించి ఆలోచించాలని, భారతీయ రైతులు ఆ డీల్ గురించి ఆలోచించాలని, మీ శ్రమ, రక్తం, చమటను మోదీ అమ్మేస్తున్నారని ఆరోపించారు. కేవలం రైతులే కాదు. యావత్ దేశాన్ని అమ్మేశారని, అందుకే తనను సభలో మాట్లాడనివ్వడం లేదని రాహుల్ అన్నారు అలాంటి సందర్భంలో జరిగిన ఘటనలపై మాట్లాడకుండా నన్నెందుకు ఆపుతున్నారు?" అని రాహుల్ ప్రశ్నించారు. లద్దాఖ్‌లో జరిగిన ఘర్షణల్లో మన సైనికులు ప్రాణాలు కోల్పోయారని, ఆ విషయంలో ప్రభుత్వం చర్చకు ఎందుకు వెనకడుగేస్తోందని ఆయన నిలదీశారు. అంతేకాదు, ఆర్మీ మాజీ చీఫ్ పుస్తకం ఎందుకు ఇప్పటివరకు ప్రచురించలేదో కూడా ప్రభుత్వం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంశంపై మళ్లీ మాట్లాడడం ఇది కరెక్ట్ కాదు: రిజిజు అయితే రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు ఎన్డీఏ ఎంపీలు, కేంద్ర మంత్రులు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. సభా నియమాలను అతిక్రమించి ప్రచురించని పుస్తకంలోని విషయాలను ప్రస్తావించడం సరికాదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. స్పీకర్ ఇప్పటికే ఆ విషయంపై సోమవారం మాట్లాడారని, అదే అంశాన్ని మళ్లీ తీసుకురావడం అనుచితమని తెలిపారు.మనోబలాన్ని దెబ్బతీసేలా రాహుల్ వ్యాఖ్యలుదయచేసి ఆ అంశాన్ని తప్పించి ప్రసంగం కొనసాగించండి" అని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు విజ్ఞప్తి చేశారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలు సాయుధ దళాల మనోబలాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని కూడా ఆయన ఆరోపించారు.ఇదిలా ఉంటే, కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ మంత్రి వ్యాఖ్యలను ఖండించారు. కిరణ్ రిజిజు సభను తప్పుదారి పట్టిస్తున్నారని, విపక్ష నేత మాట్లాడే హక్కును అడ్డుకుంటున్నారని ఆరోపించారు. దీంతో అధికార- విపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం నెలకొంది. సభను నడిపిస్తున్న చైర్‌పర్సన్ కృష్ణప్రసాద్ తెన్నేటి పలుమార్లు సభ్యులను శాంతించాలని కోరినా ఫలితం లేకపోవడంతో సభను వాయిదా వేశారు. ముందురోజు కూడా ఇదే అంశంపై లోక్‌సభలో పలుమార్లు అంతరాయాలు ఏర్పడిన విషయం తెలిసిందే.

# రష్యా నుంచి చమురు కొనుగోళ్లు తగ్గిస్తామని భారత్ హామీ- అందుకే ట్రేడ్ డీల్ కుదిరింది: అమెరికా!



**అమెరికా :**ఎట్టకేలకు భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరి ంది. దీనిపై అటు అమెరికా, ఇటు ఆసియా రాజకీయ, వాణిజ్య వ్యవహారాల పరిశీలకులు, ప్రజా ప్రతినిధులు కీలకమైన విశ్లేష ణలు చేశారు. ఈ డీల్‌కు దారితీసిన పరిస్థితులు, కారణాలను వారు లోతుగా విశ్లేషించారు. రష్యా నుంచి ఆయిల్ కొనే దేశాల పై 500 శాతం సుంకాలను బాదాలనే వివాదాస్పద బిల్లును ప్రతిపాదించిన అమెరికా సెనెటర్ లిండ్సే గ్రాహమ్ కీలక వ్యాఖ్యలు చేశారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను తగ్గిస్తామనే స్పష్టమైన హామీని భారత్ ఇవ్వబట్టే, ట్రేడ్ డీల్‌కు ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ పచ్చజెండా ఊపారని ఆయన అన్నారు. ఉక్రెయిన్‌పై ఎడతెరిపి లేని దాడులు చేస్తున్న రష్యాకు అతిపెద్ద ఆదాయ వనరుగా మారిన భారత్ లాంటి కస్టమర్‌ను దూరం చేయడంలో ట్రంప్ సఫలం అయ్యారన్నారు.మొత్తం మీద భారత్‌తో ట్రేడ్ డీల్, రష్యా - ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే విషయాల్లో ట్రంప్ ప్లాన్ సక్సెస్ అయిందని గ్రాహమ్ కొనియాడారు. ఈమేరకు ఎక్స్ వేదికగా ఆయన ఒక ట్వీట్ చేశారు. అమెరికా ప్రెసిడెంట్ భారీ సుంకాలను ప్రకటించినా, భారత్ చాలా సంయమనంతో వ్యవహరించిందని కొనియాడారు. ఈ విషయంలో భారత్‌ను ఇతర దేశాలు అనుసరించొచ్చన్నారు. భారత్ తన ప్రవర్తనా విధానంతో సుంకాల తగ్గింపు కంటే ఎక్కువగా మంచిపేరును సంపాదించిందని లిండ్సే గ్రాహమ్ కితాబిచ్చారు. రష్యా నుంచి చమురును కొంటున్న మిగతా పెద్ద దేశాలు రాబోయే రోజుల్లో భారత్‌ను అనుసరిస్తాయనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. వాణిజ్యపరమైన ఒత్తిడి పెరిగితేనే ఉక్రెయిన్‌తో శాంతి చర్చలకు రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రాధాన్యం ఇస్తారన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను తగ్గిస్తామని ఇప్పుడు భారత్ తీసుకున్న నిర్ణయం అనేది ఆ దిశగా పడిన కీలక ముందడుగు లాంటిదన్నారు.చైనాను ఎదుర్కొనేందుకు భారత్ సహాయం అవసరం"భారత్‌తో ట్రేడ్ డీల్ కుదుర్చుకున్నందుకు ప్రెసిడెంట్ ట్రంప్?నకు అభినందనలు. అమెరికాకు అత్యంత ఆప్తదేశం భారత్. దానితో వాణిజ్య అవరోధాలు తొలగినందుకు సంతోషంగా ఉంది. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చైనాను ఎదుర్కొనేందుకు అమెరికాకు భారత్ సహాయం అవసరం. కొత్త డీల్‌లో భాగంగా అమెరికా చమురును భారత్ కొంటుంది. రష్యాతో చమురు అనుబంధాన్ని తగ్గిస్తుంది. దీనివల్ల ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధాన్ని ఆపొచ్చు" అని పేర్కొంటూ అమెరికా సెనెట్ విదేశీ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ జిమ్ రిష్ఛ్ ట్వీట్ చేశారు.ఈ డీల్ అమెరికా రైతులకు కలిసొస్తుంది!"ఇకపై భారత్‌కు మరిన్ని వ్యవసాయ ఉత్పత్తులను అమెరికా రైతులు ఎగుమతి చేయొచ్చు. అతిపెద్ద భారత మార్కెట్ వల్ల గ్రామీణ అమెరికాకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుంది. జనాభా పెరుగుతుండటం అనే అంశం భారత మార్కెట్‌ను మరింత ఆకర్షణీయంగా మారుస్తోంది. కొత్తగా కుదిరిన ట్రేడ్ డీల్ అమెరికాకు ప్రయోజనకరం. ప్రత్యేకించి మా వ్యవసాయ రంగానికి కలిసొస్తుంది. 2024 ఆర్థిక సంవత్సరంలో భారత్‌తో ట్రేడ్ చేసి 1.3 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటును అమెరికా ఎదుర్కొంది. ఇకపై ఈ లోటు తగ్గుతుంది" అని అమెరికా వ్యవసాయ శాఖ మంత్రి బ్రూక్ రోలిన్స్ పేర్కొన్నారు.ట్రంప్ 'డీల్ మేకర్ ఇన్ చీఫ్'"భారత్‌తో అమెరికా ట్రేడ్ డీల్ కుదరడం సంతోషకరం. ఇందుకోసం ప్రెసిడెంట్ ట్రంప్‌ను 'డీల్ మేకర్ ఇన్ చీఫ్' అని పిలవొచ్చు. చమురు డీల్స్ ద్వారా అమెరికాపై సిరుల వర్షాన్ని ట్రంప్ కురిపిస్తున్నారు. దేశానికి భారీ పెట్టుబడులు వస్తున్నాయి. భారత్‌తో ఇంధన దౌత్యాన్ని నెరపడంలో ట్రంప్ సక్సెస్ అయ్యారు. అంతర్జాతీయ సంబంధాలు ఈ విధంగా బలోపేతం అయితేనే అమెరికా వికసిస్తుంది" అని అమెరికా హోం, ఇంధన వ్యవహారాల శాఖల మంత్రి డౌగ్ బుర్గమ్ తెలిపారు.ట్రేడ్ డీల్ చర్చల్లో భారత్ వ్యూహం భేష్"ట్రేడ్ డీల్‌పై అమెరికాతో చర్చలు జరిపే క్రమంలో భారత్ వ్యవహరించిన తీరు భేష్. భారత్ చాలా ఓపికగా ఆచితూచి పావులు కదిపింది. ఏ తరుణంలోనూ అమెరికాతో ఉద్రిక్తతలు పెరిగే అవకాశాన్ని ఇవ్వలేదు. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులకు తమ మార్కెట్‌లోకి ఎంట్రీని ఇవ్వలేమని భారత్ తేల్చి చెప్పింది. కానీ వాణిజ్య లోటుకు తావు ఇవ్వని, ట్రేడ్ డీల్‌ను మాత్రమే కుదుర్చుకుంటామని అమెరికా ప్రభుత్వం వాదించింది. దీంతో ఏటా దాదాపు 500 బిలియన్ డాలర్లు విలువైన అమెరికా వ్యవసాయ, టెక్నాలజీ, ఇంధన ఉత్పత్తులను కొనేందుకు భారత్ అంగీకరించింది. వస్తు,సేవల ఎగుమతిపరంగా తనకు అత్యంత ముఖ్యమైన అమెరికా మార్కెట్ కోసం భారత్ వ్యూహాత్మకంగా ఈ నిర్ణయం తీసుకుంది. ఇందుకు ప్రతిగా భారత్‌పై విధించిన 25 శాతం సుంకాన్ని 18 శాతానికి తగ్గిస్తామని అమెరికా ప్రకటించింది" అని అమెరికాకు చెందిన వాణిజ్య వ్యవహారాల అధ్యయన సంస్థ సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్ (సీఎస్ఐఎస్)కు చెందిన నిపుణులు రిచర్డ్ రోసో విశ్లేషించారు.ఈ ట్రేడ్ డీల్‌లో ఆ ఇద్దరి పాత్ర కీలకం!"భారత్-అమెరికా ట్రేడ్ డీల్ జరగడంలో ఇద్దరు వ్యక్తులు ప్రధాన పాత్ర పోషించారు. వారిలో ఒకరు అమెరికా రాయబారి సెర్జియో గోర్, మరొకరు భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా. ప్రెసిడెంట్ ట్రంప్‌తో నేరుగా మాట్లాడే చనువు కలిగిన వ్యక్తి సెర్జియో గోర్. అందుకే ఈ డీల్ ఖరారు కాగలిగింది. ఈ ట్రేడ్ డీల్ ఫలితంగా , అమెరికా సంబంధాలు మళ్లీ గాడినపడతాయి.

# లోక్‌సభలో చైర్‌పై పేపర్లు విసిరేసిన 8 మంది ఎంపీల సస్పెన్షన్



**న్యూఢిల్లీ:** లోక్‌సభలో 8 మంది ఎంపీలను సస్పెండ్ చేశారు. పేపర్లు చింపి చైర్‌పై విసిరేసిన ఘటనలో ఈ చర్య తీసుకున్నారు. చైర్‌లో దిలీప్ సైకియా ఉన్న సమయంలో ప్రతిపక్ష కాంగ్రెస్ ఎంపీలు తమకు మైక్ ఇవ్వడం లేదని ఆరోపిస్తూ పేపర్లను చింపి విసిరేశారు. సస్పెండ్ అయిన వారిలో మానికం ఠాగూర్, గురీత్ ఓజ్లా, రాజా వారింగ్, ఎబి ఈడెన్, కిరణ్ రెడ్డి, వెంకట్ రామన్ ఉన్నారు. చైర్‌పై పేపర్లు విసిరేయడాన్ని స్పీకర్ ఖండించారు. పార్లమెంటరీ హుందాతనాన్ని ఉల్లంఘించినట్లు అవుతుందని అన్నారు. బడ్జెట్ సెషన్‌లో ఇలాంటి ఘటనలను ఉపేక్షించలేమన్నారు. 8 మంది ఎంపీలను సస్పెండ్ చేసిన తర్వాత లోక్‌సభను బుధవారానికి వాయిదా వేశారు.పార్లమెంట్‌లో సమస్యలను లేవనెత్తే హక్కు ప్రతిపక్షాలకు ఉందని, సభ అందరిదని, చర్చలు జరగాలని, కానీ సభా వ్యవహారాలను అడ్డుకోవడం సరికాదు అని, నిరసన పేరుతో సభా నిర్వహణను స్తంభింపచేయడం కుదరదని దిలీప్ సైకియా అన్నారు. ఎంపీలను సస్పెండ్ చేయడాన్ని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ తప్పుపట్టారు. ప్రతి సభ్యుడిని మాట్లాడే హక్కు ఉందని, వారి ఆందోళనలను వినిపించుకోవాలని ఆమె అన్నారు. ఎంపీలను సస్పెండ్ చేయడం దారుణమన్నారు.

# ఆపరేషన్ సింధూర్ భవిష్యత్తు యుద్ధాల గురించి సైనిక దళాల స్టడీ




**న్యూఢిల్లీ:** ఆపరేషన్ సింధూర్ యుద్ధ నీతిలో కొత్త పంథాకు తెరలేపింది. టెక్నాలజీ ఆధారంగా యుద్ధం ఎలా చేయాలన్న అనేక విషయాలను ఆ ఆపరేషన్‌లో తెలుసుకున్నారు. అయితే భవిష్యత్తులో జరగబోయే యుద్ధాలను ఎదుర్కొనేందుకు త్రివిధ దళాలకు చెందిన బలగాలు ఇప్పుడు తమ ఆధునిక నైపుణ్యాన్ని పెంచుకునే పనిలో పడ్డాయి. దీనిలో భాగంగానే ఢిల్లీలోని మానెక్‌షా కేంద్రంలో యుద్ధ కోర్సును ప్రారంభించాయి. యుద్ధ టెక్నాలజీలో వస్తున్న మార్పులు, దానికి అనుగుణంగా ఎలా పటిష్టంగా తయారు కావాలన్న లక్ష్యంతో త్రివిధ దళాలు శిక్షణ మొదలుపెట్టాయి. సుమారు మూడు వారాల పాటు ఆ శిక్షణా కోర్సు జరగనున్నది. యుద్ధాల్లో టెక్నాలజీ ప్రభావం, మూడు దళాల మధ్య సమన్వయం ఎలా కుదుర్చుకోవాలి, స్వదేశీ ఆయుధాల ఉత్పత్తి లాంటి అంశాలపై ఈ స్టడీ జరగనున్నది.రక్షణ పరిశ్రమలు, స్టార్టప్‌లు, ఎంఎస్ఎంఈలు, డిఫెన్స్ పబ్లిక్ సెక్టార్‌తో పాటు త్రివిధ దళాలకు చెందిన వ్యక్తులు ఈ కోర్సులో పాలుపం చుకుంటున్నారు. త్రివిధ దళాల్లోని మేజర్ ర్యాంకు నుంచి మేజర్ జనరల్స్, జూనియర్ ఆఫీసర్లు తమ టెక్నాలజీ నైపుణ్యాన్ని షేర్ చేసుకోనున్నారు. ఆపరేషనల్ ఎక్స్‌పీరియన్స్‌తో పాటు వ్యూహాత్మక పరిజ్ఞానాన్ని సీనియర్ ఆఫీసర్లు పంచుకోనున్నారు. మిలిటరీ ఆపరేషన్స్‌లో జరిగే డొమెయిన్ స్పెసిఫిక్ వార్‌ఫేర్ గురించి కోర్సులో నేర్చుకోనున్నారు. వార్‌ఫేర్ కోర్సును నిర్వహించడం ఇది మూడోసారి. అయితే ఆపరేషన్ సింధూర్ తర్వాత ఇలాంటి శిక్షణా తరగతుల్ని నిర్వహించడం మొదటి సారి అవుతుంది. ఆపరేషన్ సింధూర్ సమయంలో ఎక్కువ సంఖ్యలో కొత్త టెక్నాలజీకి చెందిన డ్రోన్లను వినియోగించారు. ఇలాంటి వాటి గురించి తాజా కోర్సులో స్టడీ చేయనున్నారు.

# లోక్‌సభలో కాగితాలు చించి విసిరిన విపక్ష సభ్యులు- 8 మంది ఎంపీలు సస్పెండ్



**న్యూఢిల్లీ:**లోక్‌సభలో మరోసారి తీవ్ర గందరగోళం నెలకొంది. విపక్ష సభ్యుల ఆందోళనలతో సభ కార్యకలాపాలు మంగళవారం పూర్తిగా స్థంభించాయి. స్పీకర్ చైర్‌పై నిరసన వ్యక్తం చేస్తూ కొందరు సభ్యులు కాగితాలు చించి విసరడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఆ ఘటనపై కఠినంగా స్పందించిన స్పీకర్ మొత్తం బడ్జెట్ సమావేశాల కాలానికి ఎనిమిది విపక్ష సభ్యులను సస్పెండ్ చేశారు.మంగళవారం మధ్యాహ్నం పలు సార్లు వాయిదాల అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు సభ మళ్లీ సమావేశమైంది. ఆ సమయంలో చైర్‌లో ఉన్న ఎంపీ దిలీప్ సైకియా సభను ప్రారంభించగానే విపక్ష సభ్యులు నిరసనలు చేపట్టారు. నినాదాలు చేస్తూ వెల్‌లోకి దూసుకెళ్లిన కొందరు సభ్యులు పత్రాలు చించి స్పీకర్ వైపు విసరడం కలకలం రేపింది. సభా మర్యాదలకు విరుద్ధంగా వ్యవహరించినందుకు ఎనిమిది మంది కాంగ్రెస్ సభ్యులను గుర్తించారు. సస్పెండ్ అయిన వారిలో ఎంపీలు హిబీ ఈడెన్, అమరీందర్ సింగ్, రాజా వారింగ్, మాణికం ఠాగూర్, గుర్జీత్ సింగ్, కిరణ్‌కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు. వీరిపై మిగిలిన బడ్జెట్ సమావేశాల కాలానికి సస్పెన్షన్ విధించాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తీర్మానం ప్రవేశపెట్టారు. ఆ తీర్మానాన్ని సభ మూజువాణి ఓటుతో ఆమోదించింది. అనంతరం తీవ్ర గందరగోళం కొనసాగడంతో లోక్‌సభ బుధవారానికి వాయిదా పడింది.పార్లమెంట్ వెలుపల నిరసమరోవైపు, ఎంపీల సస్పెన్షన్‌పై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో పార్టీ ఎంపీలు పార్లమెంట్ భవనం వెలుపల నిరసన వ్యక్తం చేశారు. అవన్నీ ప్రజాస్వామ్య హక్కులను హరించే చర్యలని తెలిపారు. విపక్ష స్వరాన్ని అణిచివేస్తున్నారని వారు ఆరోపించారు. సభ్యులను సస్పెండ్ చేయడం అన్యాయమని, వెంటనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం




**ముంబై:** మహారాష్ట్ర బీజేపీ నేత, పర్యావరణ శాఖ మంత్రి పంకజ ముండే కు హెలికాప్టర్ ప్రమాదం తప్పింది. మంగళవారంనాడు ఆమె ప్రయాణిస్తున్న హెలికాప్టర్ టేకాఫ్ అవుతుండగా సాంకేతిక లోపం తలెత్తింది. వెంటనే అప్రమత్తమైన పైలట్ విమానం టేకాఫ్‌ను నిలిపివేశారు. దీంతో మంత్రితో పాటు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.షెడ్యూల్ ప్రకారం జిల్లా పరిషత్ ఎన్నికల ప్రచారం కోసం శంభాజీ నగర్ నుంచి లాతూరుకు మంత్రి పంకజ ముండే హెలికాప్టర్‌లో బయలుదేరారు. అయితే టేకాఫ్ దశలోనే సాంకేతిక లోపాన్ని పైలట్ గుర్తించారు. దీంతో లాతూర్ పర్యటనను మంత్రి వాయిదా వేసుకున్నారు. ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్ ఇటీవల విమాన ప్రమాదంలో మరణించిన నేపథ్యంలో తాజా ఘటన మరోసారి రాజకీయ నేతలను ఉలిక్కిపడేలా చేసిందని చెబుతున్నారు.

TO-DAY TELANGANA
Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం

# విమాన ప్రయాణమా - ఈ జాగ్రత్తలు తప్పనిసరంటున్న నిపుణులు!



ఈ రోజుల్లో చాలామందికి విమాన ప్రయాణం అవసరంగా మారిపోయింది. అయితే, సరైన జాగ్రత్తలు తీసుకునే విషయంలో చాలా మంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటారు. ఫ్లైట్ ఎత్తుకు వెళ్లే కొద్దీ విమానం లోపలి గాలి పొడిగా మారుతుందని, ఇది ఆరోగ్యం, చర్మం సౌందర్యం విషయాల్లో ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. అందుకే దూర ప్రాంతాలకు విమాన ప్రయాణం చేసే వారికి పలు జాగ్రత్తలు సూచిస్తున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!డీ-హైడ్రేషన్ : నేల మీద నుంచి పైకి వెళ్లే కొద్దీ గాలిలో తేమ శాతం తగ్గిపోతుందని నిపుణులు చెబుతున్నారు. ఆకాశంలో ఎగిరే విమానంలోనూ ఇలాంటి వాతావరణమే ఉంటుందంటున్నారు. ఈ పొడి వాతావరణం కారణంగా శరీరం డీహైడ్రేషన్‌కి గురవుతుందని పేర్కొంటున్నారు. అందుకే, విమాన ప్రయాణంలో నీళ్లు, పండ్ల రసాలు ఎక్కువగా తీసుకోవాలని సూచిస్తున్నారు.ఒత్తైన జుట్టు కోసం షాంపూలు వాడుతున్నారా? – ఈ విషయాలు తెలుసుకోవాల్సిందే!చర్మం పొడిబారకుండా : డీహైడ్రేషన్ ప్రభావం చర్మంపైనా ఉంటుందని చెబుతున్నారు. తద్వారా కొంతమందిలో చర్మం పొడిబారడం, ఎరుపెక్కడం, దద్దుర్లు వంటి సమస్యలు కనిపించే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. అయితే, అప్పటికే చర్మ సమస్యలున్న వారిలో ఈ పొడి వాతావరణం ఎగ్జిమాకూ దారితీసే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. అందుకే, చర్మానికి మాయిశ్చరైజర్ రాసుకోవాలని సూచిస్తున్నారు. పెదాలు పొడిబారకుండా లిప్‌బామ్ అప్లై చేసుకోవడమూ అవసరమేనని సలహా ఇస్తున్నారు.జుట్టు విషయంలో : విమానం లోపల తేమ శాతం తగ్గడం వల్ల ఆ ప్రభావం జుట్టు, కుదుళ్ల పైనా పడే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. కాబట్టి జుట్టు పొడిబారకుండా హెయిర్ మాయిశ్చరైజర్, హెయిర్ సీరమ్ వంటివి అప్లై చేసుకోవాలని సూచిస్తున్నారు.చేతులు శుభ్రంగా : పబ్లిక్ టాయిలెట్స్‌ని ఉపయోగించడం వల్ల మూత్రనాళ ఇన్ఫెక్షన్ల ముప్పు పొంచి ఉందంటున్నారు నిపుణులు. విమానంలో టాయిలెట్‌ని ఉపయోగించుకునే క్రమంలో యాంటీ బ్యాక్టీరియల్ బేబీ వైప్స్‌తో టాయిలెట్ సీట్‌ని, ఆపై చేతుల్ని శుభ్రం చేసుకోవాలని చెబుతున్నారు.డ్రెస్సింగ్ : బిగుతైన లోదుస్తులు ధరించడం వల్ల కూడా చర్మానికి చెమట పట్టి ఇన్ఫెక్షన్లు రావచ్చు. అందుకే ప్రయాణాల్లో వదులుగా ఉండే కాటన్ లోదుస్తుల్ని ధరించాలంటున్నారు నిపుణులు. అలాగే జీన్స్, టీషర్ట్స్ వంటి బాడీ హగ్గింగ్ దుస్తులకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని చెబుతున్నారు.పీరియడ్స్ టైంలో : నెలసరిలో ప్రయాణాలంటే చిరాకుగా ఉంటుంది. అలాగని అత్యవసర ప్రయాణాల్ని వాయిదా వేసుకోలేం. అందుకే ఈ సమయంలో విమాన ప్రయాణం చేసే వారు, అసౌకర్యం కలగకుండా ఉండాలంటే మెన్‌స్ట్రువల్ కప్స్‌ని ఉపయోగించడం మంచిదంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఇవి ఎక్కువ సమయం లీకేజీ సమస్య నుంచి రక్షణనిస్తాయని చెబుతున్నారు. శ్యానిటరీ ప్యాడ్స్‌లా పదే పదే మార్చుకోవాల్సిన అవసరం కూడా ఉండదని పేర్కొంటున్నారు.ఇన్ఫెక్షన్లు : కొందరికి వాతావరణం కాస్త మారగానే జలుబు చేస్తుంటుంది. ఈ నేపథ్యంలో విమాన ప్రయాణాల్లో మరింత జాగ్రత్తగా ఉండాలంటున్నారు నిపుణులు. అవతలి వారి నుంచి మీకు, మీ నుంచి ఇతరులకు ఈ ఇన్ఫెక్షన్లు వ్యాపించకుండా వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, మాస్క్ ధరించడం, హ్యాండ్ శానిటైజర్తో చేతులు శుభ్రం చేసుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని దీఘఎశ్రీశీతీ అధ్యయనం పేర్కొంది.ఆహారం : ప్రయాణాల్లో ఎంత తేలికపాటి ఆహారం తీసుకుంటే అంత మంచిదంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో సులభంగా జీర్ణమయ్యే పదార్థాలు తీసుకోవాలని సూచిస్తున్నారు. తద్వారా గ్యాస్ట్రిక్ సమస్యల బారిన పడకుండానూ జాగ్రత్తపడచ్చట. ఇక ప్రయాణం పూర్తై గమ్య స్థానం చేరాక, గోరువెచ్చటి నీళ్లతో స్నానం చేస్తే శరీరానికి హాయిగా ఉంటుందని వివరిస్తున్నారు. అలాగే పరిశుభ్రంగానూ ఉండచ్చని తెలియజేస్తున్నారు.ఇక్కడ మీకు అందించిన సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం.

# నాసా నుంచి 'అథీనా'- మోస్ట్ పవర్‌ఫుల్ సూపర్ కంప్యూటర్ ఇదేనట!




: అమెరికా అంతరిక్ష సంస్థ నాసా "అథీనా" అనే కొత్త సూపర్ కంప్యూటర్‌ను ప్రవేశపెట్టింది. ఇది కొత్త తరం మిషన్లు, పరిశోధనా ప్రాజెక్టుల కోసం రూపొందించిన అధునాతన వ్యవస్థ. ఇంకా క్లియర్?గా చెప్పాలంటే అథీనా అనేది ఒక పెటాస్కేల్ సూపర్ కంప్యూటర్. నాసా ఇప్పటివరకు రూపొందించిన తన అత్యంత శక్తివంతమైన సూపర్?కంప్యూటర్ ఇదేనని చెబుతోంది. ఇది నాసా హై-ఎండ్ కంప్యూటింగ్ కేపబిలిటీ ప్రాజెక్ట్‌లో భాగం. శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు స్పేస్, ఏరోనాటిక్స్ అండ్ సైన్స్‌లోని కొన్ని సంక్లిష్టమైన సవాళ్లను ఎదుర్కోవడంలో సహాయపడుతుంది.ఈ కొత్త సూపర్‌కంప్యూటర్ నాసా ఏమ్స్ రీసెర్చ్ సెంటర్‌లోని మాడ్యులర్ సూపర్‌కంప్యూటింగ్ ఫెసిలిటీ(మీఫీ)లో ఉంది. ఇది తమ ఇతర సిస్టమ్‌లన్నింటి కంటే ఎక్కువ కంప్యూటింగ్ శక్తిని అందిస్తుందని నాసా పేర్కొంది. ఇంకా ఇది తమ మునుపటి ఐట్‌కెన్ (ూఱ్‌ుసవఅ), ప్లీయాడెస్ () అనే సూపర్‌కంప్యూటర్‌ల కంటే వేగవంతమైనదని, తక్కువ విద్యుత్?ను వినియోగిస్తుందని తెలిపింది.ఈ సందర్భంగా చీఫ్ సైన్స్ డేటా ఆఫీసర్, హై-ఎండ్ కంప్యూటింగ్ కేపబిలిటీ ప్రాజెక్ట్ లీడ్ అయిన కెవిన్ మర్ఫీ మాట్లాడుతూ, "అన్వేషణ ఎల్లప్పుడూ నాసాను గణనపరంగా సాధ్యమయ్యే వాటి అంచులకు నడిపించింది. ఇప్పుడు అథీనాతో నాసా తన మిషన్లలో మారుతున్న అవసరాలను తీర్చే విధంగా ప్రత్యేకంగా రూపొందించిన కంప్యూటింగ్ వనరులను అందించే ప్రయత్నాలను విస్తరిస్తుంది" అని అన్నారునాసా అథీనా ప్రాముఖ్యత?: బీటా టెస్టింగ్ పీరియడ్ అనంతరం, ఇప్పటికే ఐట్‌కెన్, ప్లీయాడెస్ సిస్టమ్‌లను ఉపయోగిస్తున్న శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, పరిశోధకులకు జనవరిలో అథీనాను అందుబాటులోకి తెచ్చినట్లు నాసా తెలిపింది. ఈ కొత్త సూపర్ కంప్యూటర్ 20 పెటాఫ్లాప్స్ కంటే ఎక్కువ గరిష్ఠ పనితీరును ప్రదర్శించగలదు.సింపుల్?గా చెప్పాలంటే చీూూ పాత సూపర్ కంప్యూటర్లు అటికెన్, ప్లీయేడ్స్‌లను మిడ్-రేంజ్ స్మార్ట్‌ఫోన్‌లుగా భావించండి. ఇవి నమ్మదగినవి, సామర్థ్యం కలిగినవి, రోజువారీ పనులను బాగా నిర్వహించగలవు. ఈ సందర్భంలో అథీనాను వేగవంతమైన, పనితీరు ఆధారిత, పవర్ ఎఫిషియంట్ ఫ్లాగ్‌షిప్ హ్యాండ్‌సెట్?గా పరిగణించవచ్చు. ఇది అత్యంత డిమాండ్ ఉన్న అప్లికేషన్‌లను కూడా వేగాన్ని తగ్గించకుండా నడపగలదు. అందువల్ల నాసా అథీనా అనేది ఒక ప్రీమియం పరికరానికి చేసిన ప్రధాన అప్‌గ్రేడ్?గా చెప్పొచ్చు. అంటే ఇది ప్రీమియం పరికారాల పరిధిలో సహాయపడుతుంది.చీూూ అంతరిక్ష మిషన్లు, పరిశోధనలకు అథీనా చాలా కీలకమైనది. సెకనుకు ట్రిలియన్ల కొద్దీ గణనలను నిర్వహించగల దీని సామర్థ్యం నాసాకు రాకెట్ ప్రయోగాలను ప్రేరేపించడానికి, తదుపరి తరం ఎయిర్?క్రాఫ్ట్?లను రూపొందించడానికి తగినంత గణన శక్తిని అందిస్తుంది. ఇది కొత్త శాస్త్రీయ ఇన్?సైట్?లను బహిర్గతం చేయడానికి విస్తృత డేటాసెట్‌లను విశ్లేషించగల భారీ-స్థాయి ూ× ఫౌండేషన్ మోడళ్లకు కూడా శిక్షణ ఇవ్వగలదు.అథీనా అనే పేరు ఎందుకు పెట్టారు?: నాసా హై-ఎండ్ కంప్యూటింగ్ కెపాబిలిటీ సిబ్బంది మధ్య మార్చి 2025లో నిర్వహించిన పోటీలో అథీనా అనే పేరును ఎంపిక చేశారు. అథీనా అనేది జ్ఞానం, వ్యూహాత్మక యుద్ధానికి అధిదేవత అయిన గ్రీకు దేవత పేరు. ఆమెను ఆర్టెమిస్ సవతి సోదరిగా పరిగణిస్తారు. నాసా తన చంద్రుని అన్వేషణా కార్యక్రమానికి ( ఈ దేవత పేరునే ఎంపిక చేసుకుంది.

# "నూనె" మార్చడం ఊబకాయంపై పోరులో తొలి అడుగు!



– "రైస్ బ్రాన్ ఆయిల్?"తో మంచి ఫలితాలు!

ఊబకాయులు ముందుగా దృష్టిపెట్టాల్సిన అంశం ఆహారం. నూనెలు మార్చడం ఊబకాయంపై పోరులో తొలి అడుగుగా వర్ణించవచ్చు. అందుకు రోజు వారీ ఆహారంలో నూనెలను కొలిచి వాడుకోవాలి. ఎలాంటి నూనెలు, ఎంత పరిమాణంలో వాడాల్సి ఉంటుందో "ఫిట్ హోగా భారత్" మీకు సహకరిస్తుంది, సాయం చేస్తుంది.

ఫోన్‌లో ఫుడ్ డెలివరీ యాప్ ఇన్?స్టాల్ చేయడం, నచ్చిన హోటల్? నుంచి ఇష్టమైన ఫుడ్ క్లిక్ చేసి ఆర్డర్ చేయడం సర్వసాధారణమె _పోయింది. ఆహార పదార్థాలు అందుబాటులో ఉండటం, ఆకలికి, అవసరానికి మించి తినడం పెరిగిపోయింది.ఆహారం ఎంత తీసుకోవాలిసాధారణంగా రోజుకు 1500 నుంచి 1800 క్యాలరీల శక్తినిచ్చే ఆహారం సరిపోతుంది కానీ, చాలామంది 2000 క్యాలరీలకు మించి తినేస్తున్నారు. సగటున 200 నుంచి 500 క్యాలరీలు అదనంగా తీసుకోవడం వల్ల అది కొవ్వుగా మారి శరీరంలో పేరుకుపోతోంది. ఫలితంగా బరువు పెరుగుతూ ఊబకాయం దిశగా అడుగులు వేస్తున్న పరిస్థితి. రోజుకు 1200 క్యాలరీలు మాత్రమే తీసుకుంటే లోటు ఏర్పడి మిగిలిన 300 క్యాలరీల శక్తిని కొలెస్ట్రాల్ నుంచి శరీరం పొందుతుంది. ఫలితంగా బరువు తగ్గేందుకు అవకాశాలుంటాయి.గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచే వంట నూనెరోజువారీ వంటకు తోడు గుండె ఆరోగ్య పరంగా ఎన్నో ప్రయోజనాలు రైస్ బ్రాన్ నూనెలో ఉన్నట్లు పరిశోధనలు చెబుతున్నాయి. కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడానికి ఉత్తమమైన ఎంపికగా రైస్ బ్రాన్ నూనెను ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) అమెరికన్ హార్ట్ అసోసియేషన్ సిఫారసు చేసింది. రైస్ బ్రాన్ ఆయిల్?లో 'ఒరైజనాల్' అనే సహజమైన యాంటీఆక్సిడెంట్ చెడు కొలెస్ట్రాల్ తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ పెంచుతుంది.రైస్ బ్రాన్ నూనె అంటే బియ్యం నుంచి తయారైందని అనుకుంటారు కానీ, బియ్యం పైన గోధుమ రంగు పొర నుంచి దీనిని తయారు చేస్తారు. అంటే వడ్ల పొట్టు (తవుడు) నుంచి తయారైన నూనె అని అర్థం. అందుకే చాలా మంది పాలిష్ చేసిన బియ్యం కంటే సెమీ పాలిష్? బియ్యం తింటుంటారు. ఈ నేపథ్యంలో ఫిజికల్లీ రిఫైన్డ్ చేసిన రైస్ బ్రాన్ నూనె ఇప్పుడు ఈ అన్ని లక్షణాలతో మార్కెట్లలో అందుబాటులో ఉంది.గుండెకు మేలు చేసే "ఒరైజనాల్"బియ్యంపైన కనిపించే గోధుమ రంగు పొట్టులో ఒరైజనాల్ అనే సూక్ష్మపోషకం శరీరంలో చెడు కొలెస్టెరాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ పెంచడంలో సహాయపడుతుంది. శరీరంలో కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంచుకోవడానికి ఇదే సమర్థవంతంగా పనిచేస్తుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) కూడా సిఫారసు చేసింది. ఫిజికల్లీ రిఫైన్డ్ చేసిన నూనెలో 10,000ం జూజూఎ వరకు ఒరైజనాలు ఉంటే సహజ యాంటీఆక్సిడెంట్ మాదిరిగా పనిచేసి, మీ శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రణలో ఉంచుతుంది.భారతీయులు ఆహార పదార్థాలను అధికంగా ఉడికించి తీసుకుంటారు. రైస్ బ్రాన్ నూనె 232 డిగ్రీ సెంటిగ్రేడ్ (450 డిగ్రీ ఫారన్‌హీట్)గా ఉండటం వల్ల ఇది భారతీయ వంటకాలకు సరైనదని, డీప్ ఫ్రైకి బెస్ట్ చాయిస్. ఎందుకంటే తక్కువ నూనె పీల్చుకోవడంతోపాటు డీప్ ఫ్రై లాంటి ఆహార పదార్థాలకు మంచిది. సంపూర్ణ ఆరోగ్యానికి కేవలం నూనె మార్చడం ఒక్కటే కాదు! శారీరక వ్యాయామాలు తప్పనిసరి.రైస్ బ్రాన్ ఆయిల్ ఆరోగ్య ప్రయోజనాలురైస్ బ్రాన్ ఆయిల్ కొవ్వు ఆమ్లాలు, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు కలిగి ఉంటుంది. ఒక టేబుల్ స్పూన్ రైస్?బ్రాన్ ఆయిల్?లో 120 కేలరీలు ఉంటాయి. కొవ్వు 14 గ్రాములు, ఒమేగా-6, ఒమేగా-3 లభిస్తాయి. తక్కువ కొలెస్ట్రాల్, గుండెకు మేలు చేసే ఒరైజనాల్ లభిస్తుంది.ఒరైజనాల్, టోకోఫెరోల్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను ఎదుర్కోవడంలో సహాయపడతాయి. కణాలు దెబ్బతినకుండా రోగనిరోధక శక్తిని పెంచుతాయి, ఇన్ఫెక్షన్లతో మరింత సమర్థవంతంగా పోరాడటానికి సహాయపడతాయి. మధుమేహ బాధితులకు రైస్ బ్రాన్ ఆయిల్ మంచి ఎంపిక. తక్కువ గ్లైసెమిక్ లోడ్, ప్రయోజనకరమైన కొవ్వు ఆమ్లాలు ఉండటం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుంది. ఆయిల్ పుల్లింగ్ వల్ల నోటిలోని బ్యాక్టీరియా తగ్గిపోతుంది.




# రోజురోజుకు పెరిగే హనుమంతుడు- పైకప్పు లేకుండా 1500 ఏళ్లుగా నిలిచిన ఆలయం!



రామభక్త హనుమాన్ ఎందరికో ఆరాధ్యదైవం. ఒక్క హనుమంతుని పూజిస్తే సీతారామలక్ష్మణులు, శివుడు, శనీశ్వరుడు అందరి అనుగ్రహం లభిస్తుందని విశ్వాసం. అందుకే ఆంజనేయస్వామి ఆలయం లేని ఊరు ఉండదు. హనుమంతుడికి దేశంలో అనేక ప్రసిద్ధి చెందిన దేవాలయాలున్నాయి. అలాంటి దేవాలయాల్లో ఒకటి తమిళనాడు రాష్ట్రంలో నామక్కల్ జిల్లాలో ఉంది. ఈ కథనంలో నామక్కల్ హనుమాన్ ఆలయ విశేషాలు తెలుసుకుందాం.

నామక్కల్ హనుమాన్ ఆలయం ఎక్కడుంది?

తమిళనాడులోని నామక్కల్ జిల్లాలోని నామక్కల్ కొండ దిగువన ఈ ఆంజనేయ స్వామి ఆలయం వెలసి ఉంది. నామక్కల్?లో నిలువెత్తు రూపంలో ఆంజనేయస్వామి భక్తులతో పూజలను అందుకుంటున్నాడు. ఇక్కడ ఆంజనేయ స్వామి విగ్రహం దాదాపు 20 అడుగుల ఎత్తులో ఉంటుంది.

స్థల పురాణం

పూర్వం హిరణ్యకశ్యపుని సంహారం తర్వాత నరసింహ స్వామి ఈ ప్రాంతంలో హనుమంతునికి దర్శనమిచ్చినట్లు తెలుస్తోంది. అందుకే ఇక్కడ ఆంజనేయ స్వామికి ఎదురుగా నరసింహ స్వామి విగ్రహం కూడా ఉంటుంది. నామక్కల్?లో హనుమ స్వయంభువుగా వెలసినట్లు ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోందిరోజురోజుకు పెరిగే హనుమ

ఈ హనుమాన్ ఆలయానికి పైకప్పు లేకపోవడం విశేషం. ఒకవేళ ఎవరైనా పైకప్పు నిర్మించదలచినా అది కూలిపోవడం, మధ్యలో ఆగిపోవడం జరిగేది. అందుచేత ఇక ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నారు. అంతేకాకుండా ఆంజనేయ స్వామికి ఎదురుగా ఉన్న లక్ష్మి నరసింహ స్వామి ఆలయానికి కూడా పైకప్పు లేకపోవడం వల్ల కూడా ఆంజనేయ స్వామి ఆలయానికి కూడా లేదని కొందరు అంటారు. ఇవన్నీ కాకుండా ఇక్కడ వెలసిన హనుమాన్ విగ్రహం రోజురోజుకు పెరుగుతున్నందున కూడా హనుమాన్ ఆలయానికి పైకప్పు వేయడం సాధ్యం కాదని ఆలయ అర్చకులు అంటారు.

ఆలయ చరిత్రనామక్కల్?లోని దేవాలయం సుమారు 1500 ఏళ్ల ఘన చరిత్ర కలిగి ఉంది. నామక్కల్ కోట దిగువ భాగంలో ఉన్న ఈ ఆలయంలో నరసింహ స్వామి ఆలయానికి సుమారు వంద మీటర్లు ఎదురుగా హనుమాన్ ఆలయం ఉంటుంది. ఈ దేవాలయంలో ప్రధాన ఆకర్షణ ఆంజనేయ స్వామి విగ్రహం. నమక్కల్ హనుమాన్‌గా ప్రసిద్ధి చెందిన ఈ ఆంజనేయుడు చేతులు జోడించి లక్ష్మీ నృసింహ స్వామి, సాలగ్రామం వైపు తిరిగి నమస్కరిస్తున్న భంగిమలో ఉంటాడు. ఆంజనేయుడి విగ్రహం నరసింహ స్వామి మూర్తికి అభిముఖంగా ఉపాలయాలునామక్కల్ దుర్గాన్ని 16 వ శతాబ్దంలో రామచంద్ర నాయకర్ నిర్మించారు. నామగిరి కోటగా పిలువబడే ఈ కోటకు ఇరువైపులా ఉన్న గుహలలో నరసింహ స్వామి, రంగనాథ స్వామి ఆలయాలు ఉన్నాయి. కొండరాయితో మలచిన విగ్రహాలు కావటంతో అవి నేటికి చెక్కు భక్తులకు దర్శనమిస్తున్నాయి. ఈ కొండలలో ఎనిమిది కొలనులు ఉన్నాయి. వీటిలో అన్ని కాలాల్లోనూ విరిసిన తామర పువ్వులు ఉండడం విశేషం.

పూజోత్సవాలునామక్కల్ హనుమాన్ ఆలయంలో రోజుకు నాలుగు సార్లు ఆలయ ఆచారాలు నిర్వహిస్తారు. ఉదయం 8:00 గంటలకు కలసంధి , మధ్యాహ్నం 12:00 గంటలకు ఉచికల పూజ, సాయంత్రం 6:00 గంటలకు సాయరక్ష , రాత్రి 8:45 గంటలకు అర్ధజామ పూజ. ప్రతి ఆచారానికి అలంకారం, నైవేద్యం, దీప ఆరాధన అనే మూడు దశలు ఉంటాయి. అలాగే హనుమాన్ జయంతి, శ్రీరామనవమి వంటి పర్వదినాలు ఇక్కడ ఘనంగా నిర్వహిస్తారు. అలాగే ప్రతి మాసంలో హనుమంతుని జన్మ నక్షత్రమైన పూర్వాభాద్ర నక్షత్రం రోజు ప్రత్యేక పూజలు జరుగుతాయి.

ఎలా చేరుకోవాలితమిళనాడు తమిళనాడులోని నామక్కల్ జిల్లా నుంచి సేలం వెళ్లే మార్గంలో ఉన్న ఈ ఆలయానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కేంద్రాల నుంచి రవాణా సౌకర్యాలున్నాయి.

నామక్కల్ హనుమ దర్శన ఫలం

చెడు అలవాట్లు, వ్యసనాలతో ఇబ్బంది పడేవారు నామక్కల్ హనుమాన్ ఆలయాన్ని దర్శించవచ్చు. ఇక్కడి హనుమంతుని శక్తి ఎంతటి దుర్వ్యసనాల నుంచైనా బయట పడేస్తుందంట!

మనం కూడా నామక్కల్ హనుమాన్ ఆలయాన్ని దర్శిద్దాం. హనుమంతుని అనుగ్రహంతో కార్యసిద్ధిని, శత్రుజయాన్ని పొందుదాం.

జైశ్రీరామ్!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

## భారత్ టైటిల్‌ను నిలబెట్టుకోవాలని ఆకాంక్షిస్తున్నా..

- పాండ్యా, అర్షదీప్ సింగ్ కీలక పాత్ర పోషిస్తారు
- భారత క్రికెట్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ వెల్లడి



2026 టీ20 ప్రపంచకప్‌లో భారత్ గెలుపు అవకాశాలపై రోహిత్ శర్మ కీలక విషయాలు మాట్లాడారు. హార్దిక్ పాండ్యా, అర్షదీప్ సింగ్ కీలక పాత్ర పోషిస్తారని, వారి ఆల్ రౌండ్ నైపుణ్యం, డెత్ ఓవర్ల బౌలింగ్‌కు ప్రాధాన్యతనిచ్చారు. స్పిన్ విభాగంలో కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి సవాల్‌గా మారతారని, వికెట్ తీసే బౌలర్లకే తన మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్న 2026 టీ20 ప్రపంచకప్‌లో టీమిండియా గెలుపు అవకాశాలపై భారత క్రికెట్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ మెగా టోర్నీలో భారత్ టైటిల్‌ను నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు. జట్టులో హార్దిక్ పాండ్యా, అర్షదీప్ సింగ్ పాత్ర అత్యంత కీలకమని రోహిత్ నొక్కి చెప్పారు. ముఖ్యంగా హార్దిక్ పాండ్యా అందించే ఆల్ రౌండ్ బ్యాలెన్స్ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌కు పెద్ద ఊరటనిస్తుందని తెలిపారు. అర్షదీప్ సింగ్ డెత్ ఓవర్లలో అద్భుతమైన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తాడని, 2024 ఫైనల్‌లో అతని ప్రదర్శనను ప్రశంసించారు. స్పిన్ విభాగంలో కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి సవాల్‌గా మారతారని పేర్కొన్న రోహిత్..

## కొలంబోలో అడుగుపెట్టిన పాకిస్తాన్ టీమ్

**వివాదాల మధ్యే శ్రీలంకకు పాకిస్తాన్ జట్టు**

**ఫిబ్రవరి 7న నెదర్లాండ్స్‌తో తొలి మ్యాచ్**



ఐసీసీ టీ - 20 వరల్డ్ కప్ 2026 కోసం పాకిస్తాన్ జట్టు కొలంబో చేరుకుంది. అయితే, భారత్‌తో మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేయాలనే ప్రభుత్వ ఆదేశాలతో క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. ఈ నిర్ణయం వల్ల పాకిస్తాన్ ఆర్థికంగా నష్టపోవడంతో పాటు టోర్నీ ఆదాయంపై కూడా ప్రభావం పడనుంది. మాజీ ఆటగాళ్లు ప్రభుత్వ నిర్ణయానికి మద్దతు తెలుపుతుండగా, ఐసీసీ పునరాలోచించాలని సూచించింది. ఫిబ్రవరి 15న అసలు ఏం జరుగుతుందో చూడాలి!ఐసీసీ టీ20 వరల్డ్‌కప్ 2026కు ముందు పాకిస్తాన్ జట్టు శ్రీలంక రాజధాని కొలంబోకు చేరుకుంది. భారత్‌తో జరగాల్సిన కీలక మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేసే అంశంపై కొనసాగుతున్న వివాదాల మధ్యే పాకిస్తాన్ జట్టు శ్రీలంకకు రావడం ప్రస్తుతం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.సల్మాన్ అలీ ఆఘా నాయకత్వంలో ఉన్న 15 మంది సభ్యుల పాకిస్తాన్ జట్టు సోమవారం కొలంబో చేరుకుంది. భారత జట్టుతో ఫిబ్రవరి 15న జరగాల్సిన మ్యాచ్‌లో పాల్గొనవద్దని పాకిస్తాన్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో, ఈ నిర్ణయం చుట్టూ పెద్ద ఎత్తున వివాదం నెలకొంది.టోర్నీకి ముందు సన్నాహాలపై ప్రస్తుతం పాకిస్తాన్ జట్టు దృష్టి సారించింది. మంగళవారం ఆటగాళ్లకు విశ్రాంతి ఇచ్చిన జట్టు, బుధవారం ఐర్లాండ్‌తో జరిగే ఏకైక వార్మప్ మ్యాచ్‌లో పాల్గొననుంది. ఈ మ్యాచ్ సింహాలీస్ స్పోర్ట్స్ క్లబ్ మైదానంలో జరగనుంది. ఇదే మైదానం గ్రూప్-ఏలో పాకిస్తాన్ ఆడే మూడు మ్యాచ్‌లకు వేదిక కానుంది.గ్రూప్-ఏలో పాకిస్తాన్‌తో పాటు డిఫెండింగ్ ఛాంపియన్ భారత్, అమెరికా, నెదర్లాండ్స్, నమీబియా జట్లు ఉన్నాయి. పాకిస్తాన్ ఫిబ్రవరి 7న నెదర్లాండ్స్‌తో తమ తొలి మ్యాచ్ ఆడనుంది. అయితే భారత్ మ్యాచ్ బాయ్‌కాట్ అంశంపై పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ప్రస్తుతం కఠిన పరిస్థితుల్లో చిక్కుకుంది. ఈ నిర్ణయాన్ని పునరాలోచించాలని ఐసీసీ ఇప్పటికే సూచించినట్లు సమాచారం. భారత్‌తో మ్యాచ్ ఆడకపోతే పాకిస్తాన్ భారీ ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొనే అవకాశం ఉందని ఐసీసీ హెచ్చరిస్తున్నట్లు తెలుస్తోంది.భారత్--పాకిస్తాన్ మ్యాచ్ జరగకపోతే టోర్నీ ఆదాయంపై కూడా తీవ్ర ప్రభావం పడనుంది. ప్రసార హక్కుల సంస్థ జియోస్టార్ ఇప్పటికే తమ ఒప్పందంపై పునర్విమర్శ కోరుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ మ్యాచ్ లేకపోతే ప్రకటనల ద్వారా రూ.200 నుంచి రూ.250 కోట్ల వరకు నష్టం వాటిల్లే అవకాశముందని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. 10 సెకన్ల ప్రకటనకు రూ.40 లక్షల వరకు వసూలు చేసే స్థాయిలో ఈ మ్యాచ్‌కు ఆదరణ ఉంది.మాజీ కెప్టెన్లు షాహిద్ అఫ్రిది, మహమ్మద్ యూసుఫ్, రషీద్ లతీఫ్, మొయిన్ ఖాన్, సర్ఫరాజ్ అహ్మద్, మొహ్సిన్ ఖాన్ లాంటి పలువురు మాజీ క్రికెటర్లు ప్రభుత్వ నిర్ణయానికి మద్దతు తెలుపుతూ వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే టోర్నీ ప్రారంభానికి సమయం దగ్గర పడుతుండటంతో, పాకిస్తాన్ తుది నిర్ణయం ఏవిధంగా ఉంటుందన్నది అంతర్జాతీయ క్రికెట్ వర్గాల్లో ఆసక్తిగా మారింది.

## సందిగ్ధంలో సంజూ శాంసన్ కెరీర్



టీ20 ప్రపంచకప్ 2026 ముంగిట టీమిండియా స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ కెరీర్ ఇప్పుడు ఒక సందిగ్ధంలో పడింది. కివీస్‌తో జరిగిన సిరీస్‌లో ఘోరంగా విఫలమైన సంజూకి, సౌతాఫ్రికాతో జరగబోయే వార్మప్ మ్యాచ్ ఇప్పుడు చావోరేవో లాంటిది. ఈ ఒక్క మ్యాచ్‌లో సంజూ మెరిస్తేనే మెయిన్ టీమ్‌లో చోటు దక్కుతుంది, లేదంటే బెంచ్‌కే పరిమితం కాక తప్పదు. టీ20 ప్రపంచకప్ ప్రారంభానికి ముందు సంజూ శాంసన్ ఫామ్ భారత క్రికెట్ అభిమానులను తీవ్రంగా కలవరపెడుతోంది. న్యూజిలాండ్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో సంజూ దారుణంగా విఫలమయ్యాడు. ఐదు మ్యాచ్‌ల్లో కలిపి కేవలం 46 పరుగులు మాత్రమే చేసి, 9.2 సగటుతో తన దయనీయ స్థితిని చాటుకున్నాడు. అదే సమయంలో జట్టులోకి వచ్చిన ఈషాన్ కిషన్ కేవలం నాలుగు మ్యాచ్‌ల్లోనే ఒక సెంచరీ, ఒక హాఫ్ సెంచరీతో 215 పరుగులు బాదేసి, తన స్థానాన్ని ఖాయం చేసుకున్నాడు. ఇప్పుడు సంజూ గనుక తనను తాను నిరూపించుకోకపోతే ప్లేయింగ్ ఎలెవన్ నుంచి ఉద్వాసన తప్పదు. బుధవారం నవీ ముంబై వేదికగా సౌతాఫ్రికాతో భారత్ వార్మప్ మ్యాచ్ ఆడనుంది. విచిత్రం ఏమిటంటే.. ఇది కేవలం ప్రాక్టీస్ మ్యాచ్ అయినప్పటికీ దాదాపు 35 వేల టికెట్లు అమ్ముడైపోయాయి. స్టేడియం మొత్తం హౌస్‌ఫుల్ కాబోతోంది. ఇంత భారీ జనం మధ్య సంజూ గనుక మెరుపు ఇన్నింగ్స్ ఆడితే, సెలెక్టర్ల మనసు మళ్లీ మారే అవకాశం ఉంది. ఈ మ్యాచ్‌లో సంజూకి అవకాశం దక్కుతుందా? దక్కితే దాన్ని వినియోగించుకుంటాడా? అన్నదే ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. ప్రపంచకప్ ఆరంభంలో భారత్ జట్టు యూఎస్ఏ, నమీబియా వంటి చిన్న జట్లతో తలపడనుంది. ఆ మ్యాచ్‌ల్లో చోటు దక్కాలంటే సౌతాఫ్రికాపై సంజూకి మంచి స్కోరు అవసరం. ఈషాన్ కిషన్ ఫుల్ ఫామ్‌లో ఉండటం వల్ల ఓపెనింగ్‌లో రోహిత్, విరాట్ స్థానాల తర్వాత కిషన్ పేరు వినిపిస్తోంది. సంజూ గనుక మిడిల్ ఆర్డర్‌లో సత్తా చాటకపోతే, టీమ్ కాంబినేషన్ నుంచి అతడిని పక్కన పెట్టడం ఖాయం. ఒకరకంగా చెప్పాలంటే సంజూ శాంసన్‌కు ఇది ఫైనల్ లాంటి పరీక్ష. సంజూ శాంసన్ టాలెంట్ పై ఎవరికీ అనుమానం లేదు, కానీ నిలకడలేమి అతడిని ఎప్పుడూ ఇబ్బంది పెడుతోంది. గత రెండేళ్లుగా ఐపీఎల్‌లో బాగా ఆడుతున్నప్పటికీ, బ్లూ జెర్సీలో సంజూ ఇంకా తన ముద్ర వేయలేకపోయాడు. మరోవైపు యువ ఆటగాళ్ల పోటీ పెరిగిపోవడంతో సంజూకి ఈ సౌతాఫ్రికా మ్యాచ్ మలుపుగా మారాలి. ఇక్కడ రన్స్ వస్తే సంజూ హీరో, లేదంటే ప్రపంచకప్ ఆశలు గాలిలో దీపంలా మారుతాయి.



## తారాజువ్వలా ఇషాన్ కిషన్

- గత 4 మ్యాచ్‌ల్లోనూ అదరగొట్టిన ఇషాన్
- టి20 ప్రపంచకప్‌లో ఓపెనర్‌గా బరిలోకి!?
- అభిషేక్ తో ఇన్నింగ్స్ ప్రారంభించే చాన్స్

టి20 ప్రపంచకప్ 2026 వచ్చే శనివారం ఆరంభం కానుంది. ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు ఈ టి20 ప్రపంచకప్ జరగనుంది. ఈసారి మెగా టోర్నీలో పాల్గొనే జట్ల సంఖ్య పెరిగింది. మొత్తం 20 జట్లు పాల్గొంటున్నాయి. భారత్ గ్రూప్ 'ఎ'లో ఉంది. ఇదే గ్రూప్‌లో నెదర్లాండ్స్, నమీబియా, అమెరికా, పాకిస్తాన్ జట్లు కూడా ఉన్నాయి. ఈ టి20 ప్రపంచకప్ జట్టులో డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో భారత జట్టు బరిలోకి దిగుతోంది. 2007లో టి20 ప్రపంచకప్ మొదటిసారి జరగ్గా.. టీమిండియా విశ్వవిజేతగా నిలిచింది. ఇక ఆ తర్వాత 2024లో టి20 ప్రపంచకప్ నెగ్గింది. ప్రస్తుతం భారత జట్టు పటిష్టంగా ఉంది. టి20 ప్రపంచకప్ ముందు ఒక బ్యాటర్ ప్రత్యర్థులను వణికిస్తున్నాడు. ఇటీవలె న్యూజిలాండ్‌తో జరిగిన టి20 సిరీస్‌లో ఎవరూ ఊహించని విధంగా ఇషాన్ కిషన్ రెచ్చిపోయాడు. తిలక్ వర్మ గాయం కారణంగా ఆ సిరీస్‌కు దూరమయ్యాడు. ఫలితంగా భారత జట్టుకు దూరమయ్యాడు. దాంతో అతడి స్థానంలో ఇషాన్ కిషన్ తుది జట్టులోకి వచ్చాడు. మొత్తం 4 మ్యాచ్‌ల్లోనూ అదరగొట్టాడు. ఒక సెంచరీ.. మరో అర్ధ సెంచరీ బాదాడు.ఇక అదే సమయంలో సంజూ సామ్సన్ పేలవ ప్రదర్శన చేశాడు. ఫలితంగా ఫిబ్రవరి 7 నుంచి ఆరంభమయ్యే టి20 ప్రపంచకప్‌లో టీమిండియా ఓపెనర్‌గా ఇషాన్ కిషన్ బరిలోకి దిగే అవకాశం ఉంది. ప్రస్తుతం అతడు సూపర్ ఫామ్‌లో ఉండటంతో టీమ్ మేనేజ్‌మెంట్ అతడిపై నమ్మకం ఉంచింది. ఇప్పటికే అభిషేక్ శర్మ రూపంలో టీమిండియాకు పవర్ ఫుల్ ఓపెనర్ ఉన్నాడు. అతడికి ఇషాన్ తోడైతే ప్రపంచకప్‌లో టీమిండియాను ఆపడం ఎవరి తరం కాదు. 2023లో ఇషాన్ కిషన్ తారాజువ్వలా దూసుకొచ్చాడు. ఆ ఏడాది జరిగిన ఆసియా కప్‌లో అదరగొట్టాడు. దాంతో వన్డే ప్రపంచకప్ జట్టుకు ఎంపికయ్యాడు. అయితే అతడికి ప్లేయింగ్ ఎలెవెన్‌లో అవకాశాలు రాలేదు. అనంతరం అతడు తీసుకున్న తొందరపాటు నిర్ణయాల వల్ల రెండేళ్లపాటు ఆటకు దూరమయ్యాడు.2025 నుంచి అతడి ఆటతీరు మారింది.గతేడాది జరిగిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో జార్ఖండ్ జట్టుకు కెప్టెన్‌గా ఉన్నాడు. సంచరీల మీద సెంచరీలు బాదాడు. తన జట్టును ఛాంపియన్‌గా నిలబెట్టాడు. అనంతరం జరిగిన విజయ్ హజారే ట్రోఫీలో కూడా రాణించాడు. ఫలితంగా అతడికి బీసీసీఐ నుంచి పిలుపొచ్చింది. బ్యాకప్ వికెట్ కీపర్‌తో పాటు బ్యాకప్ ఓపెనర్‌గా అతడిని తీసుకున్నారు.ఇక కివీస్‌తో జరిగిన టి20 సిరీస్‌లో సంజూ సామ్సన్ విఫలం కావడం.. ఇషాన్ కిషన్ రెచ్చిపోవడంతో టీమిండియా ప్లేయింగ్ ఎలెవెన్ సమీకరణాలు మారిపోయాయి. టి20 ప్రపంచకప్‌లో ఇషాన్ కిషన్ ఓపెనర్‌గా బరిలోకి దిగనున్నాడు.

## ద్రవిడ్ సేన ముందు గంభీర్ టీమ్ జుజుబీ

- టీమిండియా మాజీ క్రికెటర్ అనిల్ కుంబ్లే

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీ ప్రారంభానికి ముందు టీమిండియా మాజీ క్రికెటర్ అనిల్ కుంబ్లే ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. గత టీ20 ప్రపంచకప్ 2024లో విజేతగా నిలిచిన భారత జట్టుతో పోల్చితే ప్రస్తుత టీమ్ బలంగా ఉన్నప్పటికీ, చాలా విషయాల్లో వెనుకంజలో ఉందన్నాడు. రాహుల్ ద్రవిడ్ పర్యవేక్షణలోని రోహిత్ సేన.. ప్రస్తుత గంభీర్ పర్యవేక్షణలో సూర్య టీమ్ కంటే గొప్పదని అభిప్రాయపడ్డాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2024 టోర్నీలో రోహిత్ శర్మ సారథ్యంలో భారత జట్టు విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. ఈ గెలుపుతో 11 ఏళ్ల ఐసీసీ టైటిల్ నిరీక్షణకు రోహిత్ సేన తెరదించింది. సౌతాఫ్రికాతో ఉత్కంఠగా సాగిన ఫైనల్లో విజయం సాధించిన భారత్ రెండో టీ20 ప్రపంచకప్ టైటిల్‌ను ముద్దాడింది. కీలకమైన సమయాల్లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా అనుభవం భారత విజయానికి కలిసొచ్చింది.ఈ విజయానంతరం ఈ ముగ్గురు ఆటగాళ్లు అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలికారు. దాంతో భారత టీ20 క్రికెట్‌లో ఒక శకం ముగిసింది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో మరో జట్టు రెడీ అయ్యింది. గత రెండేళ్లలో 9 ద్వైపాక్షిక సిరీస్‌లను సూర్యసేన గెలిచి హాట్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. తాజాగా అధికారిక బ్రాడ్‌కాస్టర్ షోలో మాట్లాడిన అనిల్ కుంబ్లే.. రోహిత్ సేన గొప్పదని అభిప్రాయపడ్డాడు. 'అనుభవం గురించి మాట్లాడితే టీమిండియా ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లను కోల్పోయింది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించారు. జట్టు సమతూకం గురించి మాట్లాడితే సూర్యసేన బలంగా ఉంది. ఎందుకంటే ఈ జట్టులో చాలా బౌలింగ్ ఆప్షన్స్ ఉన్నాయి. బ్యాటింగ్‌లో దూకుడైన అప్రోచ్‌తో భీకరంగా కనిపిస్తోంది. అయితే ఈ టోర్నీ సవాల్‌గా ఉంటుంది. 2024లో పరిస్థితులు చాలా భిన్నంగా ఉన్నాయి. ఈ జట్టు కంటే రోహిత్ సేన 10 శాతం ముందుందని చెబుతాను. 2024 టీ20 ప్రపంచకప్ ఫైనల్లో విరాట్ కోహ్లీ, అక్షర్ పటేల్ తీవ్ర ఒత్తిడిలో మెరుగైన ప్రదర్శన కనబర్చారు.

## సరికొత్త చరిత్ర సృష్టించిన దీప్తి శర్మ



అంతర్జాతీయ మహిళల క్రికెట్‌లో భారత స్టార్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మ సరికొత్త చరిత్ర సృష్టించింది. ఐసీసీ తాజాగా విడుదల చేసిన టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో దీప్తి శర్మ ప్రపంచ నంబర్ 1 స్థానాన్ని కైవసం చేసుకుంది. తన కెరీర్‌లో ఈ అరుదైన మైలురాయిని అందుకోవడం ఇదే తొలిసారి. మరోవైపు టీమిండియా ఓపెనర్ స్మృతి మంధానకు వన్డే ర్యాంకింగ్స్‌లో నిరాశ ఎదురైంది. విశాఖపట్నంలో శ్రీలంకతో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో దీప్తి శర్మ అద్భుత ప్రదర్శన చేసింది. కేవలం 20 పరుగులు ఇచ్చి ఒక కీలక వికెట్ పడగొట్టడంతో పాటు పొదుపుగా బౌలింగ్ చేసింది. ఈ ప్రదర్శనతో ఆమెకు 737 రేటింగ్ పాయింట్లు లభించాయి. తద్వారా ఆస్ట్రేలియా పేసర్ అనాబెల్ సదర్‌ల్యాండ్ (736)ను ఒక్క పాయింట్ తేడాతో వెనక్కి నెట్టి దీప్తి అగ్రస్థానానికి చేరుకుంది. 2025 వన్డే ప్రపంచకప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్?గా నిలిచిన దీప్తి, ఇప్పుడు టీ20ల్లోనూ తన ఆధిపత్యాన్ని చాటుకుంది. వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన తన అగ్రస్థానాన్ని కోల్పోయింది. సౌతాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్డ్, ఐర్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో వరుస సెంచరీలు బాది 820 రేటింగ్ పాయింట్లతో నంబర్-1 స్థానానికి చేరుకుంది. దీనితో స్మృతి 811 పాయింట్లతో రెండో స్థానానికి పడిపోయింది. అయితే టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో మాత్రం స్మృతి మూడో స్థానంలో కొనసాగుతూ తన సత్తా చాటుతోంది. టీ20 బ్యాటింగ్ విభాగంలో జెమీమా రోడ్రిగ్స్ భారీగా పుంజుకుంది. శ్రీలంకపై 44 బంతుల్లో 69 పరుగులతో అజేయంగా నిలిచి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్?గా ఎంపికైన జెమీమా, ఏకంగా ఐదు స్థానాలు ఎగబాకి 9వ ర్యాంకుకు చేరుకుంది. ప్రస్తుతం టీ20 బ్యాటింగ్ టాప్-10లో స్మృతి మంధాన (3), జెమీమా రోడ్రిగ్స్ (9), షెఫాలీ వర్మ (10) ముగ్గురు భారత క్రీడాకారిణులు ఉండటం విశేషం. భారత పేసర్ అరుంధతి రెడ్డి కూడా తన ర్యాంకింగ్‌ను మెరుగుపరుచుకుంది. ఐదు స్థానాలు మెరుగుపరుచుకుని 36వ ర్యాంకుకు చేరుకుంది. ఇక ఆల్‌రౌండర్ విభాగంలో దీప్తి శర్మ మూడో స్థానంలో ఉండగా, వెస్టిండీస్ కెప్టెన్ హేలీ మాథ్యూస్ అగ్రస్థానంలో కొనసాగుతోంది. సౌతాఫ్రికా ప్లేయర్ సునే లూస్ కూడా బ్యాటింగ్, ఆల్‌రౌండర్ విభాగాల్లో గణనీయమైన వృద్ధిని సాధించింది.



# తారక్‌తోనే గాడ్ ఆఫ్ వార్

గాడ్ ఆఫ్ వార్ ..టాలీవుడ్ లో ఈ సినిమా చుట్టూ నడుస్తున్న డిస్కషన్ మరే సినిమాకు ఇటీవల కాలంలో జరగలేదేమో. మొదట ఈ సినిమా అల్లు అర్జున్ హీరోగా త్రివిక్రమ్ డైరెక్షన్ లో వస్తుందని ప్రకటించారు. కానీ బన్నీ నటించిన పుష్ప తర్వాత సీన్ మారింది. పాన్ ఇండియా మార్కెట్ పై కన్నేసిన బన్నీ తెలుగు దర్శకులతో సినిమా చేసే ఇంట్రెస్ట్ చూపలేదు. దాంతో త్రివిక్రమ్ ఈ కథని ఎన్టీఆర్ చేయాలనీ డిసైడ్ అయ్యాడు. ఎన్టీఆర్ కు కథ చెప్పడం అందుకు ఓకే చెప్పడం కూడా జరిగింది. ఎన్టీఆర్ కూడా కుమారస్వామికు సంబంధించి బుక్ ను చదువుతూ మీడియా కంటపడంతో త్రివిక్రమ్  ఎన్టీఆర్ సినిమా ఫిక్స్ అని న్యూస్ హల్ చల్ చేసాయి. యుద్దానికి అధిపతిగా, దైవ స్వరూపంగా తారక్ నటన మరియు ఆయన స్క్రీన్ ప్రెజెన్స్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అయ్యారు. ఇంతకుముందు ఎన్నడూ చూడని విధంగా ఒక విజువల్ గ్రాండియర్‌గా త్రివిక్రమ్ ఈ కథను సిద్ధం చేసాడని టాక్ వినిపించింది. కానీ మొన్నామధ్య ఈ సినిమాని అల్లు అర్జున్ చేయాలనుకుంటున్నట్టు బాలీవుడ్ మీడియాతో ఫేక్ ప్రాపగాండా చేశారు. దాంతో అసలు ఈ సినిమా ఎవరితో ఉంటుందా అని కన్ఫ్యూజ్ అయ్యారు సినిమా ప్రేక్షకులు. ఇక ఇప్పుడు లేటెస్ట్ గా అన్ని గందరగోళాల తర్వాత చివరికి తారక్ వద్దకు వచ్చి చేరింది. ప్రస్తుతం ఎన్టీఆర్ చేస్తున్న ప్రశాంత్ నీల్ సినిమా జూన్ 2026 నాటికి పూర్తి కానుంది. ఆ వెంటనే అంటే 'గాడ్ ఆఫ్ వార్ సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉంది. ఈ లోపు త్రివిక్రమ్ ప్రస్తుతం చేస్తున్న వెంకీ సినిమా పూర్తి చేసి, ఈ పౌరాణిక చిత్రం కోసం ప్రీ-ప్రొడక్షన్ పనులను పక్కాగా సిద్ధం చేస్తున్నారు. హారిక హాసిని క్రియేషన్స్ మరియు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా ఈ సినిమాను పాన్-వరల్డ్ స్థాయిలో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నాయి.

# భాగ్యశ్రీ 'పానీపూరి' పంచ్

అందం ఉంది... ప్రతిభ ఉంది.. కానీ లక్ కలిసి రావడం లేదు... దీంతో వరుస ఫ్లాపులు ఎదుర్కొని డీలా పడిపోయింది భాగ్యశ్రీ. అయితే ప్రతి ఫ్లాప్ నుంచి అంతో ఇంతో నేర్చుకుంటున్న ఈ బ్యూటీ ప్రతి సినిమాలో నటన పరంగా ఫైన్ అవుతూనే ఉంది. సినిమాలు ఫ్లాపులైనా కానీ, నటిగా ఏనాడూ భాగ్యశ్రీ ఫ్లాప్ కాలేదు. అందుకే ఈ భామకు బ్యాక్ టు బ్యాక్ అవకాశాలు వస్తున్నాయి. మాస్ మహారాజా రవితేజ సరసన -మిస్టర్ బచ్చన్- సినిమాతో డెబ్యూ ఇచ్చిన ఈ బ్యూటీ ఆరంభమే పెద్ద ఫ్లాప్ ని ఎదుర్కొంది. ఆ తర్వాత విజయ్ దేవరకొండ సరసన నటించిన -కింగ్ డమ్- మరో పెద్ద నిరాశ. ఇటీవలే విడుదలైన రామ్ పోతినేని -ఆంధ్రా కింగ్ తాలూకా- అయినా తనను గట్టున పడేస్తుందని చాలా ఆశించింది. కానీ మరోసారి నిరాశే ఎదురైంది. ఈ సినిమాకి విమర్శకుల నుంచి ప్రశంసలు వచ్చినా, భాగ్యశ్రీ- రామ్ జంట కెమిస్ట్రీకి మంచి మార్కులే వేసినా కానీ, ఆశించిన స్థాయి విజయం దక్కలేదు. ఇది కేవలం యావరేజ్ గా మాత్రమే మిగిలిపోవడం మరోసారి భాగ్యశ్రీని కుంగదీసింది. వరుస పరాజయాల కెరీర్ లో దుల్కర్ సల్మాన్ సరసన నటించిన కాంత ఫలితం కొంత ఊరట. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద యావరేజ్ విజయం సాధించినా, ఇందులో భాగ్యశ్రీ నట ప్రదర్శనకు క్రిటిక్స్ మంచి మార్కులు వేసారు. భాగ్యశ్రీ ఫ్లాపులు, యావరేజుల్లో నటించినా కానీ తన నటప్రదర్శన విషయంలో నిరాశపరచలేదనే మంచి పేరు తెచ్చుకుంది. ఇప్పటికీ గెలుపుపై పట్టుదలగా కనిపిస్తోంది. హోప్‌ని విడిచిపెట్టలేదు. ప్రస్తుతం అఖిల్ అక్కినేని సరసన -లెనిన్- అనే చిత్రంలో నటిస్తోంది ఈ బ్యూటీ. ఇది విలేజ్ బ్యాక్ డ్రాప్ సినిమా అయినా ఇందులో భాగ్యశ్రీ పాత్రకు చాలా ప్రాధాన్యత ఉందని తెలుస్తోంది. భాగ్యశ్రీ ప్రస్తుతం సోషల్ మీడియాల్లో స్పీడ్ గానే ఉంది. అయితే ఈ భామ ఎప్పుడూ హద్దు మీరని, డీసెంట్ ఫోటోషూట్లతో అభిమానుల్లో ఒక ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకుంది. తాజాగా మరోసారి అలాంటి ఒక ఫోటోషూట్ తో అభిమానుల ముందుకు వచ్చింది.



# ఉస్తాద్.. ఇంకెప్పుడు క్లారిటీ వచ్చేది..?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆ యాక్షన్ ఎంటర్టైనర్ మూవీ షూటింగ్ పూర్తి చేసుకుని రిలీజ్ కు రెడీగా ఉన్నా.. విడుదల తేదీ మాత్రం ఇంకా ఫిక్స్ కాకపోవడం హాట్ టాపిక్ గా మారింది. ముఖ్యంగా బాబాయ్ కోసం అబ్బాయి వెయిటింగ్ అన్నట్టుగా సినిమా పరిస్థితి మారిందన్న చర్చ ఇండస్ట్రీలో వినిపిస్తోంది.

ముందుగా సినిమాను సమ్మర్ లో విడుదల చేస్తామని మేకర్స్ ప్రకటించారు. ఆ మేరకు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా వేగంగా పూర్తి చేస్తున్నారు. రీసెంట్ గా దర్శకుడు హరీష్ శంకర్, నిర్మాతలు డబ్బింగ్ పనులకు శ్రీకారం చుట్టారు. త్వరలోనే పవన్ కళ్యాణ్ కూడా తన డబ్బింగ్ పార్ట్ ను పూర్తి చేయనున్నారని సమాచారం. ఆర్ఆర్, ఫైనల్ మిక్సింగ్ పూర్తయితే సినిమా పూర్తిగా రిలీజ్ కు సిద్ధమవుతుంది.టెక్నికల్ గా అన్నీ రెడీ అయినప్పటికీ అసలు అడ్డంకి రిలీజ్ డేట్ దగ్గరే. మార్చి నెలలో వరుసగా పాన్ ఇండియా సినిమాలు థియేటర్లకు క్యూ కడుతుండటంతో మేకర్స్ తర్జనభర్జనలు పడుతున్నారు. ధురంధర్ 2, టాక్సిక్, ప్యారడైజ్, పెద్ది వంటి భారీ చిత్రాలు ఇప్పటికే తమ తేదీలను లాక్ చేసుకున్నాయి. అంతటి పోటీలో ఉస్తాద్ భగత్ సింగ్ ను తీసుకురావడం రిస్క్ గా భావిస్తున్నట్లు తెలుస్తోంది.మరోవైపు రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న పెద్ది సినిమా రిలీజ్ డేట్ ఇంకా ఫైనల్ కాలేదు. మార్చి 27న రావాల్సిన ఆ చిత్రం వాయిదా పడే అవకాశాలు ఉన్నాయనే టాక్ వినిపిస్తోంది. దీంతో పెద్ది టీమ్ కొత్త తేదీ ప్రకటించే వరకు ఉస్తాద్ టీమ్ వేచి చూస్తోందని సమాచారం. అంటే బాబాయ్ పవన్ కళ్యాణ్ సినిమా రిలీజ్ కోసం అబ్బాయి రామ్ చరణ్ సినిమా డేట్ క్లారిటీ కోసం వెయిట్ చేస్తున్నట్టు పరిస్థితి కనిపిస్తోంది.పెద్ది వాయిదా పడితే అదే తేదీని ఉస్తాద్ భగత్ సింగ్ లాక్ చేసే ఛాన్స్ ఉందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. అందుకే అధికారిక ప్రకటన ఆలస్యమవుతోందని అంటున్నారు. అవుట్ పుట్ విషయంలో ఎక్కడా రాజీ పడకుండా క్వాలిటీపై దృష్టి పెట్టిన మేకర్స్ సరైన రిలీజ్ విండో కోసం ఎదురుచూస్తున్నారు. మొత్తంగా సినిమా సిద్ధంగా ఉన్నా.. సరైన సమయం కోసం ఎదురుచూపులు మాత్రం కొనసాగుతున్నాయి.

# పారిశుద్ధ్య కార్మికురాలు పద్మకు రజనీకాంత్ సత్కారం



సూపర్ స్టార్ రజనీకాంత్ మరోసారి తన ఉదార స్వభావాన్ని, మంచి మనసును చాటుకున్నారు. నిజాయతీగా వ్యవహరించిన ఓ పారిశుద్ధి కార్మికురాలిని ఇంటికి పిలిచి స్వయంగా సత్కరించారు. ఆమె నిజాయతీని మెచ్చి ఓ బంగారు గొలుసును బహుమతిగా ఇచ్చి అభినందించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.వివరాల్లోకి వెళితే, చెన్నైకి చెందిన పద్మ అనే మహిళ పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తున్నారు. ఈ నెల ప్రారంభంలో టీ నగర్‌లో విధుల్లో ఉండగా, ఆమెకు ఓ పర్సు దొరికింది. దాన్ని తెరిచి చూడగా, అందులో 45 సవర్ల (తులాల) బంగారు ఆభరణాలు ఉన్నాయి. ఏమాత్రం ఆశపడని పద్మ, వెంటనే తన పై అధికారులకు సమాచారం అందించి, ఆ బంగారాన్ని పాండీ బజార్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు విచారణ జరిపి, ఆ ఆభరణాలను అసలు యజమానులకు అందజేశారు.పద్మ నిజాయతీ గురించి తెలిసి పలువురు ఆమెను ప్రశంసించారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ స్వయంగా ఆమెను అభినందించి, లక్ష రూపాయల చెక్కును బహుమతిగా అందించారు. తాజాగా ఈ విషయం తెలుసుకున్న సూపర్ స్టార్ రజినీకాంత్, మంగళవారం పద్మను తన నివాసానికి ఆహ్వానించారు. ఆమె నిజాయతీని ప్రశంసించి, ఓ బంగారు గొలుసును బహూకరించారు.పేదలకు కేవలం ఐదు రూపాయలకే పరోటాలు అమ్ముతున్న మధురైకి చెందిన తన వీరాభిమాని రజనీ శేఖర్‌ను కూడా రజనీకాంత్ కొన్ని రోజుల క్రితం ఇలాగే బంగారు గొలుసుతో సత్కరించిన విషయం తెలిసిందే.ఇక సినిమాల విషయానికొస్తే, రజనీకాంత్ ప్రస్తుతం నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో 'జైలర్ 2' సినిమా పనుల్లో ఉన్నారు. దీంతో పాటు, దర్శకుడు సిబి చక్రవర్తితో చేయబోయే సినిమా షూటింగ్ ఈ ఏడాది ఏప్రిల్‌లో ప్రారంభమవుతుందని ఆయన ఇటీవలే పొంగల్ పండుగ సందర్భంగా వెల్లడించారు. కమల్ హాసన్ నిర్మాణ సంస్థ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.

# రెయిన్ మ్యాన్ అంటూ ఆటపట్టించేవారు: మాధవన్

ఇటీవల 'ధురంధర్'లో కనిపించి ఆకట్టుకున్న నటుడు మాధవన్.. ఆ సినిమా షూటింగ్‌లో అందరూ తనను 'రెయిన్ మ్యాన్' అని పిలిచేవారని తెలిపారు. తాను ఎప్పుడు సెట్‌కు వెళ్లినా వర్షం పడేదని అందుకే అందరూ తనను అలా పిలిచేవారని చెప్పారు. ఆ సినిమాలో ఎక్కువ సన్నివేశాలు ఎండ లేకుండా తెరకెక్కించినవేనని.. అవే సినిమాకు మరింత అందానిచ్చాయని తెలిపారు. ఇకపోతే తన గ్యాప్‌పై ఆయన వివరాఉల పంచుకున్నారు. విశ్రాంతి అవసరం అనిపించి నాలుగేళ్లు విరామం తీసుకున్నట్లు నటుడు మాధవన్ ÷ప్పారు. 2011 నుంచి 2015 వరకూ విరామం తీసుకున్న ఆయన 2016లో 'సాలా ఖదూస్'తో తిరిగి అలరించడం ప్రారంభించారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి పంచుకున్నారు.

'నేను చేస్తున్న పనిపై నిరాశ కలిగింది. అందుకే కొన్ని రోజులు విరామం తీసుకోవాలని భావించా. నాలుగేళ్లు చిత్ర పరిశ్రమకు దూరంగా ఉన్నాను. కనీసం ప్రకటనల్లో కూడా నటించలేదు. దేశంలో పర్యటించాను. గడ్డం పెంచుకొని చెన్నై చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు భారత్‌లోని ఎన్నో అందమైన ప్రదేశాలకు వెళ్లాను. అక్కడ రిక్షా వాళ్ల దగ్గరనుంచి ప్రతిఒక్కరితో మాట్లాడాను. వాళ్ల జీవనశైలి, వారిని ఇబ్బందిపెట్టే విషయాల గురించి తెలుసుకున్నా. ఆ నాలుగేళ్ల పర్యటన నాకు జీవితంలో ఎన్నో పాఠాలు నేర్పింది' అని మాధవన్ అన్నారు. విరామం తర్వాత చేయాలనుకున్న పాత్రలపై మరింత స్పష్టత వచ్చిందని మాధవన్ అన్నారు. తాను తిరిగి వచ్చిన తర్వాత ఇండస్ట్రీలో కొందరు దర్శక నిర్మాతలకు



ముందుచూపు లేదని తెలుసుకున్నట్లు చెప్పారు. అప్పటి నుంచి కొత్త దర్శకులను వెతుకున్నట్లు వెల్లడించారు.

# 'మన శంకర వరప్రసాద్ గారు' ఓటీటీలోకి




ఈసారి సంక్రాంతి బరిలో మెగాస్టార్ సినిమా 'మన శంకర వరప్రసాద్ గారు' బ్లాక్ బస్టర్ గా నిలిచిన సంగతి తెలిసిందే. జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా బాక్సాఫీసు రికార్డులను కొల్లగొడుతూ భారీ కలెక్షన్లు రాబట్టింది. ఇప్పటి వరకు ఈ సినిమా కలెక్షన్లు రూ.400 కోట్ల మార్క్ ను చేరినట్లు సమాచారం. ప్రాంతీయ సినిమాల్లో అత్యధిక వసూళ్లు సాధించిన మూవీగా 'మన శంకరవప్రసాద్ గారు' రికార్డుల కెక్కింది. సినిమా విడుదలై మూడు వారాలు గడుస్తున్నా కలెక్షన్లు మాత్రం తగ్గలేదని తెలుస్తోంది. మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబినేషన్ లో తెరకెక్కిన ఈ సినిమాకు మొదటి షో నుంచే మంచి టాక్ వచ్చింది. సాహు గారపాటి, సుష్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మించిన ఈ సినిమాలో హీరోయిన్ గా నయనతార నటించింది. అతిథి పాత్రలో విక్టరీ వెంకటేశ్ కూడా ఈ సినిమాలో కనిపించారు.క్యాథరీన్ థెరీసా, సచిన్ ఖేడ్కర్, హర్షవర్ధన్, అభినవ్ గోమఠం, శరత్ సక్సేనా తదితరులు వివిధ పాత్రల్లో నటించారు. థియేటర్లలో బ్లాక్ బస్టర్ గా నిలిచిన 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను జీ 5 సొంతం చేసుకుంది. ఈ నెల 11 నుంచి ఓటీటీలో స్ట్రీమింగ్ చేయనున్నట్లు తెలుస్తోంది. అయితే, దీనిపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు.